బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు ఇటీవల ఔరంగాబాద్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. బాధిత కుటుంబాలను శుక్రవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, వైస్ చైర్మన్ ఐలయ్య, అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలయ్య, హుస్నాబాద్ అధ్యక్షులు చందు, పోశెట్టి, బండి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో ప్రజాధనం దోపిడీ

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ- సిద్దిపేటరురల్

మల్యాల నుంచి దుద్దెడ వరకు జరిగే ఔటర్ రింగ్ రోడ్డు పనిలో కాంట్రాక్టర్లు వేలాది కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. శుక్రవారం ఔటర్ రింగ్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రావురూకుల స్టేజీ వద్ద ప్రమాదకర మూల మలుపు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్‌లో మూలలు లేకుండా రోడ్డు నిర్మించాలన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా కాంట్రాక్టర్ లాభార్జన కోసం రోడ్డును ఇష్టం వచ్చినట్లు నిర్మించారన్నారు.



కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రవి, దాసరి ప్రశాంత్, నాయకులు అరవిందు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 27 మే 2023

దశాబ్ది ఉత్సవాల జాతర

- 21 రోజులు రాష్ట్ర అవతరణ వేడుకలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు
- 21 అంశాలపై సాధించిన ప్రగతి నివేదికలు
- అంబరాన్నంటేలా సంబరాలు
- ఏర్పాట్లపై కలెక్టర్ల సమీక్షలు
- సన్నద్ధమవుతున్న వివిధ శాఖలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జాతర మాదిరి నిర్వహించనున్నారు. ఉమ్మడి మెదక్‌జిల్లా వ్యాప్తంగా 21 రోజుల పాటు వివిధ అంశాల ప్రగతి నివేదికను చాటే విధంగా వేడుకలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ప్రభుత్వ శాఖలు రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలను అంబరాన్నంటే విధంగా జరిపేందుకు సిద్ధం చేస్తున్నారు.

జూన్ 2 నుంచి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లు డాక్టర్ శరత్, రాజర్షి షా, ప్రశాంత్ జీవన్‌పాటిల్ క్షేత్రస్థాయిలో వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రోజువారి కార్యక్రమాల నిర్వహణ సజావుగా జరిగేందుకు కమిటీలను ఏర్పాటు చేశారు.

దశాబ్ది ఉత్సవాల షెడ్యూల్ ఇలా..

జూన్ 2 న: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తారు. అనంతరం మూడు జిల్లాల్లోని కలెక్టరేట్ల ప్రాంగణాల్లో జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మూడు జిల్లాల ప్రగతి నివేదికపై సందేశమిస్తారు. వివిధ రంగాల్లో సాధించిన విజయాలపై ప్రసంగిస్తారు.

జూన్ 3న: వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తెలంగాణ రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తారు. రైతు వేదికలను మామిడి తోరణాలతో అలంకరిస్తారు. రైతు వేదికల క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులతో సమావేశం జరిపి వరిపంట ముందస్తు సాగుపై చర్చిస్తారు.

జూన్ 4న: 'సురక్షా దినోత్సవం' జిల్లా కేంద్రంలో ర్యాలీలు అద్భుతమైన ప్రదర్శన నిర్వహించనున్నారు.

జూన్ 5న: 'తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం' ను విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నియో జకవర్గ స్థాయిలలో రైతులు, వినియోగదారులు, విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మక మార్పును వివరించనున్నారు. ఉచిత కరెంట్ ప్రాధాన్యతను చాటుతారు.

జూన్ 6న: తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం" ను పారిశ్రామిక వాడలైన పటాన్‌చెరు, బొల్లారం, బొంతపల్లి, సంగారెడ్డి, తూప్రాన్, నర్సాపూర్, మనోహరబాద్, గజ్వేల్, సిద్దిపేట, జహీరాబాద్‌లో ఐటీ, పారిశ్రామిక కారిడార్లలో సభలు నిర్వహిస్తారు. టీఎస్ ఐపాస్ ,పరిశ్రమల స్థాపన, అనుమతులు సులభతరమైన విషయాలను తెలియజేస్తారు.

జూన్ 7వ: "సాగునీటి దినోత్సవం"గా జరపాలని, ప్రతి నియోజకవర్గంల్లో జరిపే సభల్లో రైతులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్, బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్టుల ప్రగతిని వివరిస్తారు.

జూన్ 8న: "ఊరూరా చెరువుల పండుగ" అన్ని గ్రామ పంచాయతీలకు చెరువు అనుసంధానం గ్రామపంచాయతీలు నీటిపారుల శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్ద చెరువు వద్ద చెరువుల పండగ నిర్వహిస్తారు. కట్టపై ఉన్న మైసమ్మ దేవత గుడిని లైట్లతో అలంకరిస్తారు. కట్ట మైసమ్మ పూజ, చెరువు నీటికి పూజ చేస్తారు.

జూన్ 9 న: "తెలంగాణ సంక్షేమ సంబురాలు" నియోజకవర్గ స్థాయిలో సభల్లో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో అమలైన అన్ని సంక్షేమ కార్యక్రమాల వివరాలు లబ్దిదారుల సంఖ్య, వెచ్చించిన నిధులను వివరిస్తారు. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం, భూములు సేకరించిన చోట, అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం, గ్రామీణ వత్తి పనుల వారికి ఆర్థిక ప్రేరణ కింద లక్ష రూపాయల పంపిణీ పథకం ప్రారంభిస్తారు.

జూన్ 10న: "తెలంగాణ సుపరిపాలన దినోత్సవం" సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారు. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, రెవిన్యూ డివిజన్‌ల వివరాలతో కరపత్రం తయారు చేసి పంపిణీ చేస్తారు.

జూన్ 11: "తెలంగాణ సాహిత్య దినోత్సవం" రోజు సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్‌లో జిల్లా స్థాయిలో కవి సమ్మేళనం నిర్వహిస్తారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా కవితలు వినిపిస్తారు.

జూన్ 12: "తెలంగాణ రన్" ను సంగారెడ్డి, జహీరాబాద్, ఆందోల్, పటాన్‌చెరు, నారాయణఖేడ్, మెదక్, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రాలలో యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహిస్తారు.

జూన్ 13న: "తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం" నియోజకవర్గం కేంద్రంలో మహిళా సదస్సు నిర్వహిస్తారు.

జూన్ 14న: "తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తారు. సంగారెడ్డి, సిద్దిపేట మెడికల్ కళాశాల ఏర్పాటు, ఆసుపత్రుల అభివృద్ధి, కేసీఆర్ కిట్టు, న్యూట్రీషన్ కిట్స్ వంటి వైద్య ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతిని నివేదిస్తారు.

జూన్ 15 న: "తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం" సంగారెడ్డిలోని 647, సిద్దిపేటలోని 499, మెదక్‌లోని 469 గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండా ఎగురవేస్తారు. పల్లె ప్రగతిని వివవిస్తారు.

జూన్ 16న: "తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం" రోజున మున్సిపల్, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికులను సన్మానిస్తారు. జాతీయ జెండా ఎగురవేస్తారు.

జూన్ 17న: "తెలంగాణ గిరిజనోత్సవం"ను గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహిస్తారు. గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు విరిస్తారు.

జూన్ 18న: "తెలంగాణ మంచి నీళ్ల పండుగ" కార్యక్రమం ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాత్రికేయులు వివిధ వర్గాల ప్రజలతో మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల సందర్శన కార్యక్రమం నిర్వహిస్తారు.

జూన్ 19న: "తెలంగాణ హరితోత్సవం" పేరిట జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలలో ఎత్తున మొక్కలు నాటుతారు.

జూన్ 20 న: "తెలంగాణ విద్యాదినోత్సవం" విద్యా సంస్థల్లో ఉదయం పతాకావిష్కరణ చేస్తారు. మన ఊరు-మనబడి పాఠశాలలను ప్రారంభిస్తారు.

జూన్ 21న: 'తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం" ను దేవాలయాలు, మసీదులు ,చర్చిలు, ఇతర ప్రార్థన మందిరాలను అలంకరిస్తారు. ప్రముఖ ఏడుపాయలు, కొమురవెల్లి, చాముండేశ్వరీ, సిద్దివినాయక్ వంటి క్షేత్రాల్లో ప్రత్యేక భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జూన్ 22న: "అమరుల సంస్మరణ" కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీల్లో 11 గంటలకు సమావేశం నిర్వహిస్తారు. అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటిస్తారు. అమరుల సంస్కరణ తీర్మానాలు చేస్తారు. కళాకారులతో ర్యాలీ నిర్వహిస్తారు.

జాతీయ రహదారి రక్తసిక్తం

- ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు ఢీ
- 9 నెలల చిన్నారి, మరొకరు మృతి
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
- మృతులు, క్షతగాత్రులంతా ఒకే కుటుంబానికి చెందిన వారే
- కొల్చారం శివారు జాతీయ రహదారిపై ఘటన



నవతెలంగాణ- కొల్చారం

ప్రమాదాలకు నిలయంగా మారిన మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారి రోజురోజుకు రక్తసిక్తం అవుతుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం సమీపంలోని జైన దేవాలయం ముందు మెదక్- నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు అదుపు తప్పి శుక్రవారం ఢీకొన్నాయి. ఈ ఘటనలో అభం శుభం తెలియని తొమ్మిది నెలల చిన్నారి, మరో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు.. క్షతగాత్రులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మెదక్ రూరల్ సీఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ నాగరాజు గౌడ్ (30), టేక్మాల్ హర్షిత (9 నెలలు, టేక్మాల్ దుర్గాగౌడ్, టేక్మాల్ లావణ్య, టేక్మాల్ రామమ్మ ఆల్టో కారులో శుక్రవారం ఉదయం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి విందు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. కొల్చారం జైన దేవాలయం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు అదుపుతప్పి బలంగా వీరు ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టింది. ఇందులో నాగరాజు గౌడ్, హర్షిత అక్కడికక్కడే మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లపల్లి శశిధర్



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఐకేపీ వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు. ముస్తాబాద్ చౌరస్తాలో ఐకేపీ వీవోఏలు చేస్తున్న నిరోధిక సమ్మెను శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పడితే ప్రజలందరికీ కష్టాలు పోతాయని. కాంట్రాక్టు పద్ధతిలో ఉన్న ఉద్యోగాలు అన్నిటినీ పర్మినెంట్ చేస్తామని, ఉద్యోగులందరికీ పని భద్రత కల్పిస్తామని, వేతనాలు పెంచుతామని నమ్మబలికి నేడు 9 సంవత్సరాలు పూర్తవుతున్నా ఐకేపీ వీవోఏలకు అతీగతి లేదని ఆరోపించారు. వీవోఏలు 40 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గొప్పలకు పోకుండా కష్టపడి పని చేస్తున్న ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇచ్చే విధంగా వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డబోయిన అరవింద్, దాసరి ప్రశాంత్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడాల కనకయ్య సమ్మెకు సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెప్యాలా సంతోష్, ఐకెపి వివోఏ ల ఉమ్మడి సిద్దిపేట మండల అధ్యక్షుడు కే రాజు, నాయకులు నరసింహారెడ్డి, లక్ష్మయ్య, చంద్రకళ, లావణ్య, సుజాత, మంజుల, సుష్మ, వంశీ, మల్లేశం, అనిల్ పాల్గొన్నారు.

గీతమ్ సమ్మర్ స్టార్ట్-అప్ స్కూల్ ప్రారంభం

నవ తెలంగాణ - పటాన్‌చెరు

గీతం, హైదరాబాద్ లోని వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ (వీడీసీ) ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు 'సమ్మర్ స్టార్ట్-అప్ స్కూల్' పేరిట ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గీతమ్ లోని ఈ-క్లబ్, ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ లతో కలిసి ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహిస్తున్నట్టు వీడీసీ సీనియర్ వెంచర్ కోచ్, కార్యక్రమ నిర్వాహకుడు వాసుదేవ్ వంగర శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.పర్ పెక్ట్ ఏఐ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి జిగ్నేష్ తలసిల, పాలిగాన్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి రాహుల్ పిన్నమనేనిలు మే 26న 'ఎంటర్ ప్రేన్యూర్ టాక్ 'తో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన వెల్లడించారు.శనివారం 'డిజైన్ థింకింగ్ వర్క్ షాప్'ను వీడీసీ సీనియర్ వెంచర్ కోచ్ యామిని కృష్ణ రాపేటితో కలిసి తాను నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఇక సెలవురోజైన ఆదివారం 'వెంచర్ ఫారెస్ట్ ట్రైల్స్' పేరిట ఓ ఉత్తేజకరమైన ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.అదానీ పోర్ట్, సెజ్ ఇన్నోవేషన్ మేనేజర్ సుబ్రమణియన్ నాడార్, ఎక్స్ పోజిట్ ఇమ్మర్సివ్ సొల్యూషన్ వ్యవస్థాపకుడు, ఎండీ రోషన్ రావల్లు సోమవారం 'కార్పొరేట్ కనెక్ట్ అండ్ స్టార్టప్ సిమ్యులేటర్'పై మార్గదర్శకత్వాన్ని అందిస్తారని నిర్వాహకుడు వాసుదేవ్ వివరించారు.విజ్డేల్ వ్యవస్థాపకుడు కృతీష్ కుమార్ మే 29న 'ఎంటర్ న్యూర్ టాక్'ను అందిస్తారన్నారు. బుధవారం 'ఆర్ఎస్‌టీ వర్క్ షాప్ ప్రధాన వక్తగా ఎన్-ఐడియా ఇండియా ప్రోగ్రామ్ మేనేజర్ కునాల్ గిర్ వ్యవహరిస్తారని తెలిపారు.మైక్రోసాఫ్ట్ సీనియర్ ప్రొడక్ట్ మేనేజర్ చైతన్య ముప్పాలా మే 31న 'కృత్రిమ మేథ భవిత, ఉత్పత్తి అభివృద్ధి మెళకువల'పై ప్రసంగిస్తారన్నారు. ఈ ఆరు రోజుల సమ్మర్ స్టార్టప్ స్కూల్ బుధవారం 'ఇంక్యుబేటర్ ఫీల్డ్ విజిట్'తో ముగుస్తుందని వాసుదేవ వంగర వివరించారు.ఇతరత్రా సమాచారం కోసం తనను 97038 31819ను కానీ, లేదా పార్థసారథి 78932 78734ని సంప్రదించాలని ఆయన సూచించారు.

లారీల కొరత.. రోడ్డెక్కిన రైతులు





- హబ్సిపూర్ చౌరస్తాలో బైఠాయింపు
- అధికారుల హామీతో ఆందోళన విరమణ

నవతెలంగాణ దుబ్బాక రూరల్

లారీలు లేక ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ శుక్రవారం ఆకారం రైతులు రోడ్డెక్కారు. దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కాంట వేసి రెండు మూడు రోజులు గడుస్తున్నా లారీల కొరతతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. దీంతో కొనుగోలు మందకోడిగా సాగుతున్నాయని ఆరోపించారు. వెంటనే అధికారులు కొనుగోలు కేంద్రాలు సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోని లారీల కొరత తీర్చాలని అన్నారు.రోడ్డు పై అన్నదాతలు నిరసన చేస్తున్న విషయం తెలుసుకుని అధికారులు హామీ ఇచ్చి పోలీసుల సహాయంతో నిరసనను విరమింపజేశారు. మరో వైపు రైతుల నిరసనతో సిద్దిపేట -రామయంపేట్ జాతీయ రహదారిపై కిలోమీటర్ వరకు ఇరువైపుల వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ శుక్రవారం గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు మాట్లాడుతూ అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి ముద్దయిందని కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వాహనాల నుండి వెంటనే ఖాళీ చేసుకోవాలంటూ కోరారు కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి సురభి నాగేందర్ గౌడ్ గోవర్ధన్ గౌడ్ ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ మెదక్ టౌన్



ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి జూన్ 2 వరకు పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మండల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలు, తహసీల్దార్లు, డిఎస్పీలకు సూచించారు. శుక్రవారం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంపై అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ మిల్లుల వద్ద హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని ధాన్యం అన్‌లోడింగ్ త్వరితగతిన అయ్యేలా చూడాలన్నారు. తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గిర్దావర్లు మిల్లుల వద్ద ఉండి పర్యవేక్షిస్తూ మిల్లర్లను పురమాయించాలని అన్నారు. అన్‌లోడింగ్ ఎంత త్వరగా అయితే అంత త్వరగా తిరిగి కొనుగోలు కేంద్రాలకు లారీలు తరలించి లోడింగ్ చేసి పంపడానికి వీలవుతుందన్నారు. కేంద్రం నిర్వాహకులు కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం తూకం అయిన వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు. మిల్లుల వద్ద ఎలాంటి కోతలు లేకుండా తక్షణమే దించుకొని ట్రక్ షీట్ ఇచ్చేలా నిరంతరం పర్యవేక్షిస్తూ మండలాల వారీగా, మిల్లు వారీగా రోజు వారి లోడింగ్, అన్ లోడింగ్ నివేదిక అందజేయాలిశ్రీన జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 2 నుంచి రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతున్నందున ధాన్యం సేకరణలో మరింత వేగం పెంచాలని కేంద్రం నిర్వాహకులకు, అధికారులకు సూచించారు. ఎక్కడైనా మిల్లర్లు ధాన్యం దించుకోవడంలో అలసత్వం వహిస్తే నోటీసులు జారీ చేయాలన్నారు. గత సీజనుతో పోలిస్తే ధాన్యం సేకరణ అధికంగా ఉన్నా అక్కడక్కడా రైతులు ధర్నాకు దిగుతున్నట్లు వార్తలు వస్తున్నాయని, అటువంటి సునిశిత కేంద్రాలను గుర్తించి అనవసరంగా ధర్నాలు, సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసుల సహకారంతో తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా రెవెన్యూ అధికారులకు సూచించారు. ధాన్యం ఎక్కువగా ఉన్న కేంద్రం నిర్వాహకులు తూకం వేసి గన్ని బ్యాగులో ధాన్యం నింపి రెడీగా పెట్టుకోవాలని, లారీలు వచ్చిన వెంటనే లోడింగ్ చేసి మిల్లులలకు తరలించాలన్నారు. అధికారులు కూడా గన్ని సంచుల కొరత లేకుండా, లారీల సమస్య తలెత్తకుండా నిరంతరం మానిటరింగ్ చేస్తూ ధాన్యం ఎక్కువగా ఉన్న కేంద్రాలకు త్వరగా లారీలను పంపాలని అన్నారు. ప్రతి మిల్లు వద్ద పోలీసులను పెట్టి త్వరగా అన్ లోడింగ్ జరిగేలా అధికారులు మానిటరింగ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రానికి, మిల్లులకు ట్యాగింగ్ చేసిన జిల్లాలోని 65 మిల్లులలో సంబంధిత మిల్లర్లు మూతపడిన అల్యూమినియం ఫ్యాక్టరీ , ఖండసారి షుగర్ ఫ్యాక్టరీ, బొల్లారం లోని గోదాములలో ధాన్యం భద్రపరచవలసినదిగా సూచించారు. రేషన్ బియ్యం లో ప్లాస్టిక్ బియ్యం వస్తున్నదని కొన్ని నిరాధార వార్తలు వస్తున్నాయని, వాటిని నమ్మరాదని కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రమేష్, డీఎస్ ఓ శ్రీనివాస్, డిఆర్ డిఓ, డిసిఓ, ఆర్డిఓలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, కేంద్రం నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. మున్సిపల్ కార్మికులు నిర్వహించిన ఒకరోజు ఎమ్మెతో కమిషనర్ దిగివచ్చారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ పేరుకే గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అని, కార్మికుల సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులపై అధికారుల వేధింపులు ఎక్కువగా అయ్యాయన్నారు. కార్మికులకు ఐదు నెలల నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేకపోవడం చాలా దారుణమన్నారు. కార్మికులకు యూనిఫామ్, సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు, చీపురు కట్టలు, పారలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకరోజు రాకపోతే కార్మికులను ఆపుతున్నారన్నారు. ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్న కార్మికులను ఖచ్చితంగా వచ్చి పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, లక్ష్మీనారాయణ, నర్సింలు మహేష్, గౌతమ్, వెంకట్ సువర్ణ, ఎల్లమ్మ ప్రమీల మంజుల, లక్ష్మీ, వీరమని రాజు, రంగీత, రేణుక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేకుల ఇంటికి కరెంటు బిల్లు రూ.వెయ్యి

నవతెలంగాణ- చేగుంట



పురాతనమైన ఇంటిని కూల్చివేసి అదే స్థానంలో రేకులు వేసి ఇల్లు నిర్మించుకున్నామని, ప్రతి నెలా కరెంట్ బిల్లు రూ.వెయ్యి వస్తోందని గూళ్ళ లక్ష్మీ నర్సింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేగుంట ఉమ్మడి మండలం పోతన్ పల్లి గ్రామంలో శుక్రవారం బాధితులు లక్ష్మీనరసింహులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో గూళ్ళ లక్ష్మీ నర్సింలుకు పురాతమైన పెంకుటిల్లు ఉంటే కూల్చివేశారు. అదే స్థానంలో రేకుల ఇల్లు నిర్మించుకున్నారు. ఇంటికి కరెంటు 734 సర్వీస్ నెంబర్‌తో మీటర్ తీసుకున్నారు. కరెంట్ బిల్లు కాస్త వందల నుండి వేల రూపాయలకు జంప్ అయింది. ఒకేసారి అంత బిల్లు రావడంతో ఆందోళన చెంది విద్యుత్ అధికారులను లక్ష్మీ నరసింహులు నిలదీశారు. ఇలా వచ్చిన బిల్లును రెండు నెలలు సైతం కట్టారు. ఇప్పటికీ ప్రస్తుత బిల్లు రూ.7 వేలకుపైనే ఉంది. విద్యుత్ సిబ్బంది తప్పు చేయడంతో మొదటి నుండి రెండవ కేటగిరికి మారి వందల్లో రావాల్సిన కరెంట్ బిల్లు వేల రూపాయలలో వస్తోంది. ఏమాత్రం అవగాహన లేని విద్యుత్ సిబ్బంది అడ్డగోలుగా చార్జీలు మోపి, బలవంతంగా వసూలు చేస్తున్నారని గ్రామస్తుల పేర్కొన్నారు. ఇప్పటికైనా గూళ్ళ లక్ష్మీనరసింహులు బాధను అర్థం చేసుకుని న్యాయం చేయాలని కోరారు.

హెల్మెట్ ధరించడం తప్పనిసరి

సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్

నవతెలంగాణ- సంగారెడ్డి

బైక్ రైడర్స్ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రమణకుమార్ అన్నారు. హెల్మెట్‌రైడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి దొడ్డి కొమరయ్య విగ్రహం వరకు సుమారు 200 మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఎస్పీ రమణకుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభిచారు. హెూప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్పాన్సర్ చేసిన హెల్మెట్లను బైక్ ర్యాలీలో పాల్గొన్న వారికి బహూకరించారు. దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ, హెూప్ న్యూరో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన హెల్మెట్ రైడ్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బైక్‌లు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. వేగం కన్నా ప్రాణాలే గొప్ప అని తెలుసుకోవాలన్నారు. బైక్ డ్రైవ్ చేసే వారితో పాటు వెనకాల కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అన్నారు. హెల్మెట్ ధరించడం వలన 49 శాతం ప్రాణ నష్టాన్ని, 69 శాతం అంగవైకల్యాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు యాక్సిడెంట్స్‌లో 70 శాతం మంది హెల్మెట్ ధరించలేక పోవడం వలన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పోలీస్ సిబ్బంది కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. హెూప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమాంలో అదనపు ఎస్పీ శ టి. ఉషావిశ్వనాథ్ , సంగారెడ్డి డి.ఎస్.పి బి.రవీంద్రారెడ్డి, సి.ఐలు శివలింగం, శ్రీధర్ రెడ్డి, ట్రాఫిక్ సి.ఐ. బి.రాజు, హెూప్ హాస్పిటల్ సిబ్బంది యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు .




కాలనీల అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవ తెలంగాణ - అమీన్ పూర్

మున్సిపాలిటీల పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు గ్రీన్ మెడోస్ కాలనీలో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రతి ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల మున్సిపాలిటీకి మంజూరు 25 కోట్ల రూపాయలతో ప్రతి కాలనీలో సిసి సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు కాలనీల మధ్య అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ కవిత శ్రీనివాస్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.





పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-ఝరాసంగం

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి అన్ని వర్గాల వారికి చదువు అందాలనే సంకల్పంతో పాఠశాల నిర్మాణానికి 0.24 గుంటల భూమిని విరాళంగా ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ అందించారు. మండలంలోని ఈదులపల్లి గ్రామంలో పాఠశాలను నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుతో కలిసి భూమి పూజ చేశారు. 'మన ఊరు మనబడి' కార్యక్రమం కింద 69 లక్షల రూపాయలతో 5 గదుల నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్య స్వామి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సుభాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

రూప శ్రీ కౌంటీ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు రూప శ్రీ కౌంటీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అతి త్వరలో నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, కౌన్సిలర్ కృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎంపీ బీబీపాటిల్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కోహీర్

మండలంలోని గొటియార్‌పల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి మెదక్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మాపురం భూమన్న నిర్మిస్తున్న నూతన స్వగృహానికి హాజరై జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీపాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీపాటిల్‌ను భూమన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, తాజా మాజీ కౌన్సిలర్, నామ సుభద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నామ రవికిరణ్, సీనియర్ నాయకులు కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు నర్సయ్య, దస్నూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు చారిత్రాత్మకం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ -గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమం చారిత్రాత్మకమైందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని 18 వ వార్డ్ లో శుక్రవారం స్థానిక జిడిఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానస పుత్రిక కంటి వెలుగు కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చి అంధత్వ నివారణ కోసం నిరుపేదల కళ్ళల్లో వెలుగులు నింపడానికి కంటి వెలుగు కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని 18 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మండు వేసవిలో చెరువులు నిండుకుండల కళకళలాడుతు కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి గోస తీర్చిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కింది అని సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ భారత దేశం లో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజలకు సుపరిపాలన అందించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ గుప్తా, 18వ వార్డ్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గొంగల్ల శ్రీను , శ్రీధర్, అమరేందర్ , కొమురవెల్లి ప్రవీణ్ , రాజారామ్ , భాస్కర్ , దాసు , గోపాల్ రెడ్డి, విష్ణు దయానంద్, సంపత్ , వినయ్ , మెడికల్ ఆఫీసర్స్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న ఐకేపీ వీవోఏలు శుక్రవారం సమ్మె నోటీసును ఎంఎస్ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో వివోఏలు కె. విజయకుమార్, భాను, శైలజ, అయోధ్య, సిహెచ్. వెంకటేశం, జహీర్, లక్ష్మారెడ్డి, పి.రాజు, పి.స్వప్న, అనురాధ, రేణుక, దేవిక, భాగ్యలక్ష్మి, శ్రీశైలం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

గట్టు పద్మ అమర్నాథ్ సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన లావణ్య వివాహ సందర్భంగా పుస్తె మట్టెలు, చీర అందజేసినట్లు వాసవీక్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, పీఆర్వో అయిత శంకర్, గట్టు సాయి, గట్టు సమత, శ్రీలత పాల్గొన్నారు.

సలాం జవాన్ అన్న



నవతెలంగాణ -గజ్వేల్

ప్ర త్యేక పారిశుధ్య కా ర్యక్రమం వి జయవం తం గాకొనసా గి స్తు న్నందుకు ప్రతిజవాన్‌కు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు మున్సిపల్ చైర్మన్ నేతిచిన్న రాజమౌళి. శు క్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పారిశు ద్ధ్యం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సలాం జవాన్ అనే కార్యక్రమంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు మన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టామన్నారు. 18 వార్డులలో చేపట్టిన కార్యక్రమాలలో 18 వార్డ్ ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ, మునిసిపల్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వార్డును శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు. వార్డుకు వస్తున్న మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన చెప్పారు. ఐవీఎఫ్ సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడు సంతోష్ గుప్తా, మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ కోశాధికారి కొమురవెల్లి ప్రవీణ్ కుమార్, 18 వార్డ్ ప్రెసిడెంట్ గొంగల్ల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మసున భాస్కర్, రైతు విభాగం అధ్యక్షుడు దయానంద రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగేష్, నవాజ్ దాస్, మరియు మున్సిపల్ సానిటైజేషన్ సిబ్బంది సత్తయ్య ,ప్రవీణ్ ,కరుణాకర్ ,అనిల్ ,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి

- అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్





నవతెలంగాణ-వట్ పల్లి

అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయేందుకు 2018 ఎన్నికలలో గ్రామ గ్రామాన పర్యటించినప్పుడు ఇచ్చిన మాటను నేడు నెరవేర్చడానికి కృషి చేస్తూ అభివృద్ధిలో దూసుకుపోతున్నానని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వెంకట ఖాజా ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన గడపగడపకు అందుతున్నయన్నారు. గత పది ఏళ్ల క్రితం జరుగని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణ ప్రభుత్వము అధికారం చేపట్టగానే అన్ని రంగాలలో అభివృద్ధి ప్రారంభమైందన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి లేదన్నారు. ప్రతి గ్రామానికి 35 లక్షల నిధులను కేటాయించి అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు పదివేల మంది రైతులకు 100 కోట్ల రైతుబంధు రావడం జరుగుతుందన్నారు. 8,43,000 మందికి 800 కోట్లు రైతు భీమా చెల్లించమన్నారు. అప్పులు చేసైనా అభివృద్ధిని ఆపడం లేదని తెలిపారు. అభివృద్ధిని చేయడం చేతగానోళ్లంతా అపహస్యము చెయ్యడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. వేరే పార్టీలకు బుద్ది వచ్చేలా అభివృద్ధిపై చేపట్టిన కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించాలన్నారు. పార్టీలో ఉండేటోడు ఉంటాడు పోయేటోడు పోతాడు పోయే వారి గురించి ఆలోచించకుండా పార్టీ ప్రతిష్టకు పాటుపడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేస్తూ ఇక కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోనికి రావడం కళ్ల మాట అని కెసిఆర్ ప్రభుత్వం ఓడిపోతుందని చెప్పే వ్యక్తులకు ఘాటుగా సమాధానం చెప్పాలన్నారు. అంతకుముందు రాజనర్సింహ వ్యవసాయ మార్కెట్ నుండి ర్యాలీగా బయలుదేరి రాయిపల్లి జహీరాబాద్ ప్రధాన రహదారి మీదుగా ఆటపాటలతో డప్పు సప్పులతో గుర్రాల నృత్యాలతో టపాకాయలు పేల్చుతూ సంబరాలు నిర్వహిస్తూ వెంకట కాజా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. వట్ పల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు క్రేన్ సహాయముతో పూల గజమాలను సత్కరించారు. గుర్రాల నృత్యాలు చు పర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పటేల్. తెలంగాణ రాష్ట్ర జాగృతి నాయకుడు మఠం బిక్షపతి. రాష్ట్ర పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి. సంగారెడ్డి జిల్లా లింగయత్ అధ్యక్షులు మల్లికార్జున్.ఎంపీపీ పత్రి కృష్ణవేణి నర్సింలు. వైస్ ఎంపీపీ నాగరాణి బసవరాజ్. స్థానిక సర్పంచ్ సురేఖ బుద్ది రెడ్డి. పి ఎస్ సి ఎస్ చైర్మన్ వినోద్ కుమార్ గౌడ్. మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నర్సింలు.మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు.వరం చైర్మన్ వీరారెడ్డి. ఆయా మండలాల నాయకులు డి కాశి నాథ్. నర్సింలు. తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు



- పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- గ్రామాల అభివృద్ధికి జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ చేయూత
- పాశమైలారంలో రూ.2.70 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలోని గ్రామాలను ప్రభుత్వ, సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం గ్రామంలో జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో రూ.2.50 కోట్లతో పాశమైలారం నుంచి నందిగామ మీదుగా క్యాసారం వరకు నిర్మించిన రోడ్డు, రిట్జ్ ఇండియా పరిశ్రమ సహకారంతో రూ.5.25 లక్షలతో ఏర్పాటు చేసిన వీధి దీపాలు, రూ.18 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతు గత ప్రభుత్వాల హయాంలో తీవ్ర వివక్షతకు, నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలు నేడు ప్రగతికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. గ్రామాల మధ్య అంతర్గత రహదారులు, బ్రిడ్జిలు నిర్మించడ మూలంగా మెరుగైన రహదారి సౌకర్యం లభించడంతోపాటు శరవేగంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములైనప్పుడే వాటికి సార్థకత చేకూరుతుంద ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఇన్నార్హ సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి



- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు

నవతెలంగాణ-కంది

ఉపాధి హామీ పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీళ్ళు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కంది మండలంలోని కంది, కాశిపూర్, జులకల్ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎం.నర్సిములు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని తెలిపారు. నూటికి 90 శాతం ఉన్న పేదలు, కూలీలకు ఉపయోగపడే పనులను దూరం చేయడానికే సమయానికి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అయినటువంటి మంచినీళ్లు, టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయడం లేదని, ప్రతికూలికి పనిముట్లు గడ్డపార, పారా, గొడ్డలి, కొడవలి, తట్ట ఇవ్వడం లేదని, అని అన్నారు. ఉపాధి హామీకి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తున్నారని, సంవత్సరంలో 2 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉంటే తప్ప కూలీలకు సరైన కూలీ రాదని, కానీ ప్రభుత్వాలు 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, ఉపాధి హామీని నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలో పన్నుతున్నదని, ఈ కుట్రలను కూలీల తరపున అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు తిప్పి కొట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపునిచారు. ఎండలో చేతులకు బొబ్బలు వచ్చేలా పనిచేస్తున్న పని ప్రదేశంలో మెడికల్ కిట్లు లేవని కూలీలు అనేక ఇబ్బందులతో పనులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం ప్రారంభంలో పనిముట్లను ఇచ్చారే తప్ప తెలంగాణ ఏర్పడిన నుండి ఏ ఒక్కరికి పనిముట్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. పేదలు అనేక ఇబ్బందులతో సతమతమవుతూ ఉపాధి పనులు చేస్తున్నారని డ్వాక్రా చిట్టీలు కట్టలేక, నిత్యవసర సరుకులు కొనలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని 15 రోజులలోపు కచ్చితంగా కూలీ డబ్బులు చెల్లింపు జరగాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 5 వ తేదీ నాడు కలెక్టర్ కార్యాలయాల ముందు వేలాది మంది కూలీలతో ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో శేఖర్, సుజాత, రాజు గౌడ్, మల్లేశం, రాములు, నరసింహులు తదితర కూలీలు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ అలవర్చుకోవాలి

- అంబేద్కర్ గొప్ప దేశ భక్తుడు, త్యాగశీలి
- డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు పట్నం మానిక్యం





నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర లక్ష్యాలు ఆశయాలపై "సంఘం శరణం గచ్చామి" నాటక ప్రదర్శన గురువారం సాయంత్రం సంగారెడ్డి మండలం కులబ్ గూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సదాశివ నగర్ జి ఆర్ కె గార్డెన్‌లో వార్డు సభ్యులు పి.క్రిష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు పట్నం మానిక్యం, మాజీ జడ్పీటిసి మనోహర్ గౌడ్, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, టిజిఓ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ న్యాయవాది రామారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నాటక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రపై నాటకాన్ని ప్రదర్శించడం అభినందనీయమన్నారు. జీవితంలో కుల వివక్ష అంటరానితనం ఎదుర్కొని పీడిత వర్గాలను చైతన్యవంతం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఆయన జీవితంలో జరిగిన అనేక ఘటనలు ఈ నాటిక కండ్లకు కట్టినట్టుగా చూపించిందని, నాటిక ప్రదర్శించిన వారిని అభినందించారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహా నేత అని కొనియాడారు ఆయన జీవిత ఘట్టాలను ఈ తరం యువతీ యువకులు తెలుసుకొని, ఆయన చూపిన మార్గంలో పయనించాలన్నారు. దేశంలో మతోన్మాద విధానాలు పెరిగిపోతున్నాయని మనుధర్మ శాస్త్ర సిద్ధాంతం ప్రభుత్వాలే ముందుకు తీసుకొస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమైందన్నారు. మనుషులను మనుషులుగా చూడలేని మన ధర్మశాస్త్ర సిద్ధాంతాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలన్నారు. అందుకోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి సాయిలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్ ఇమ్మయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా గౌరిరెడ్డి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చక్రవర్తి, ప్రేమానందం, గ్రామ ఉపసర్పంచ్ ఆశమ్ అలీ డి బిఎఫ్ జిల్లా నాయకురాలు లక్ష్మి ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి కలుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.అశోక్, నాయకులు కృష్ణ శ్రీనివాస్, కేవీపీఎస్, అంబేద్కర్ యువజన సంఘం ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ 2023 ఫలితాల్లో అల్గోల్ తెలంగాణ మైనార్టీ బాలుర విద్యార్థుల విజయభేరి





నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర విద్యార్థులు ఎంసెట్ 2023 ఫలితాలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారని మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జమీల్ తెలిపారు. అగ్రికల్చర్ మరియు మెడికల్ విభాగంలో ఎండి. తబ్రేజ్ (%ు.ు.అశీ:2312ు% 0314)-4507 ర్యాంక్, ఎండి. ఖాజా అవేస్ ఖాన్ (%ు.ు.అశీ: 2314ూ%18070)4878 ర్యాంక్, ఎండి ముజాంబిల్ హుస్సేన్ (%H.T.No:2312C% 01544)5682 ర్యాంక్, ఎండి. ఫర్హాన్ (%H.T.NO:2314A%20053) 9120 ర్యాంక్‌తో పాటు దాదాపు 50 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి అర్హత పొందారని మైనార్టీ కళాశాల బాలుర ప్రిన్సిపల్ కేఎస్ జమీల్, జె.రాములు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో దాదాపు 15 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఎంసెట్ 2023లో విద్యార్థులు అర్హత పొందారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన మైనార్టీ గురుకులాలు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు సంగారెడ్డి ఆర్ ఎల్ సి. డాక్టర్ నరసింహ , మైనార్టీ గురుకుల సొసైటీల కార్యదర్శి బి. షఫీ ఉల్లా , విద్యార్థులను బోధన, బోధనేతర సిబ్బందిని ప్రశంసించి సంతోషం వ్యక్తం చేశారు.

వికలాంగుల కోసం బస్సు పాస్ మేళా

- సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్



నవతెలంగాణ-జోగిపేట

జిల్లాలోని వికలాంగుల కోసం ఆర్టీసీ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రత్యేకంగా బస్సు పాస్ మేళా నిర్వహిస్తున్నామని సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్ అన్నారు. శు క్రవారం జోగిపేట బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వికలాంగుల బస్సు పాస్ మేళాలో పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పటాన్ చెరు, సంగారెడ్డి, సదాశివపేట, జోగిపేట ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు పాసులు మంజూరు కోసం ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశామన్నారు. గతంలో జిల్లాలోని 250 వరకు వికలాంగులకు బస్సు పాసులు ఉంటే ఈ సంఖ్య పెరిగిందన్నారు. బస్సు పాసుల కోసం గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఇస్తున్నామన్నారు. చెవిటి, మూగ, అంధ వికలాంగులకు 100 శాతం సర్టిఫికెట్ ఉన్నవారికి, వికలాంగులకు 45 శాతం పర్సంటేజ్ వారందరికీ పాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బస్సు పాసులు పొందేందుకు సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఫోటో జత చేసి గ్రామాలకు వచ్చే ఆర్టీసీ సిబ్బందికి ఇవ్వాలని, వారం రోజుల్లో బస్సు పాసు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిపో సిబ్బంది రత్నం, కే.విజయ్ గౌడ్, ఫక్రుద్దీన్, కృష్ణ, ప్రసాద్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు రూ.60 కోట్లతో సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి

- టీఎస్‌హెచ్‌డీసీ చింత ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు రూ.60 కోట్లతో సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని టీఎస్‌హెచ్‌డీసీ చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో 27వ వార్డు కౌన్సిలర్ నక్క మంజులత నాగరాజ్ గౌడ్ అధ్వర్యంలో రూ.30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పనులను టీఎస్‌హెచ్‌డీసీ చింత ప్రభాకర్ ప్రారంభించారు. 20 సంవత్సరాలుగా వార్డులో ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చింత ప్రభాకర్‌కు వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ పనులు నాణ్యతతో జరగాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరం అన్నారు. పట్టణ ప్రజల తరపున మంత్రి హరీష్ రావు ,సీఎం కేసీఆర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సీడీసీ మాజీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, నాగరాజ్ మాట్లాడుతూ చింత ప్రభాకర్‌కు ప్రజాదరణ ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నక్క మంజులత నాగరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు శేఖర్, జీవి శ్రీనివాస్, జలెందర్, వార్డు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

రోడ్డుపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు



నవతెలంగాణ-కంది

ప్రమాదకరంగా మారిన రోడ్డుపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు తెలిపారు. కంది మండల కేంద్రంలోని ఎన్‌హెచ్ 65తో పాటు కంది నుంచి చిమ్నాపూర్, కాశీపూర్, చేర్యాల్, జుల్కల్, ఎద్దు మైలారం గుండా శంకర్‌పల్లి వరకు గల రోడ్డు ప్రమాదకరంగా మారిందన్నారు. ఎన్‌ఎచ్ 65కు రెండు వైపులా అనేక గ్రామాల నుంచి కంది మండల కేంద్రానికి వేలాది జనం, వాహనాలు వస్తుంటాయని తెలిపారు. జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పేదింటి పెళ్లికి ఎంపీపీ సాయం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల కేంద్రానికి చెందిన డప్పు లక్ష్మీ -వీరయ్య దంపతుల కూతురు ప్రవళిక వివాహానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని ఎంపీపీ రవీందర్ గౌడ్ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మ్యాదరి శంకరయ్య, గోకర్ వెంకటేష్, పల్నాటి భాస్కర్, బండి రాందాస్, తోట సంజీవ, అశోక్ యాదవ్, యనగండ్ల నరేందర్, వినోద్ పాల్గొన్నారు.

టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింత ప్రభాకర్‌ను కలిసిన నూతన ఆర్డీవో రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డివిజన్ పరిధిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ప్రభాకర్ సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ,మాజీ సిడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి నర్సింలు, శ్రావణ్ రెడ్డి, జాలెందర్ పాల్గొన్నారు.

స్టేట్ ర్యాంకులు సాధించిన ఉజ్వల కళాశాల విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-సదాశివపేట

ఇంటర్మీడియట్ 2023 ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఉజ్వల కళాశాల విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్ యాజమాన్యం తరపున స్టోర్ మేనేజర్ సాయి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఉజ్వల కళాశాల స్టేట్ ర్యాంక్స్ సిక్స్ ర్యాంకు వైష్ణవి, బి శివాని 9 ర్యాంక్, టౌన్ ఫస్ట్ లతో పాటు మంచి మార్కులు సాధించిన 31 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్ తోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రఘువర్ధన్ రెడ్డి ,డైరెక్టర్ అమరేందర్ రెడ్డి తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

40వ రోజుకు చేరిన వీవోఏల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-జోగిపేట

అందోలు మండలంలో వీవోఏల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం నిర్వహించిన సమ్మెలో వీఓఏల సంఘం అధ్యక్షులు మల్లయ్య, వీఓఏలు విజయ, స్వప్న, లక్ష్మి, సునీత, రేణుక మానస ఎం. అశోక్, లాయక్ అలీ,సుప్రియ, చంద్రిక, వీరమని, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బిలాల్‌పూర్‌లో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-కోహీర్


రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఎం.నర్సిములు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కంటి వెలుగుతో అంధకారం దూరమవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శైలజ నర్సిములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్, వైద్య సిబంది, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

10వ వార్డులో పారిశుధ్య స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోనీ 10వ వార్డులో శుక్రవారం పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి పర్యవేక్షించారు. వార్డులోని పిచ్చి మొక్కలను తొలగించడం, చెత్తాచెదారాన్ని తీసివేయడం పారిశుధ్యం పనులు చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది నారాయణ, రవీందర్ వార్డు నాయకుడు చిట్యాల మధు, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన మెదక్ మాజీ ఎమ్మెల్యే

గాంధీభవన్‌లో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మానిక్ రావు థాక్రే



నవతెలంగాణ -పాపన్నపేట : మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు థాక్రే ఆధ్వర్యంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకున్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి మణికరావు ఠాక్రే మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అఖిలభారత రైతు కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, రాజయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నకిలీ విత్తనాలపై రైతులను చైతన్యపర్చాలి

మంజీర రైతు సమాఖ్య అధ్యక్షులు పృథ్వీరాజ్



నవతెలంగాణ-సంగారెడ్డి

రైతులను నకిలీ విత్తనాలపై చైతన్యపర్చాలని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అధికారులను కోరారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజను ప్రారంభమవుతున్నందున రైతులు విత్తనాలు నాటేందుకు సిద్ధమవుతున్నారన్నారు. మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు, ఎరువులు వస్తున్నందున రైతులను చైతన్యపర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇటీవల సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామంలో నకిలీ విత్తనాలు విక్రయిస్తూ అధికారులకు పట్టుబడిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్‌పై కఠిన చర్యలు తీసుకొని ముున్ముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పృథ్వీరాజ్ అధికారులను కోరారు.

తూకం పేరుతో దోపిడీ



- రైతులను దోచుకుంటున్న మిల్లర్లు
- పట్టించుకోని ఐకేపీ, జిల్లా అధికారులు
- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొంత బాగయ్య

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే తూకం విషయంలో దోపిడీ జరుగుతుందని అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఐకెపిలో అక్రమాలు జరుగుతున్నాయని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొంత భాగయ్య అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట్ మండలం బూరుగుపల్లి ఐకెపిలో జరుగుతున్న దోపిడిని అడ్డుకొని ఈ విషయమై బాగయ్య మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు ఇప్పటికే తీవ్రంగా నష్టపోతే ఐకెపి సెంటర్లో తూకం వేసే విషయంలో మిల్లర్లతో కుమ్మక్కై ఎక్కువ లబ్ది కోసం ఎక్కువ కిలోలు కట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బూరుగుపల్లి గ్రామంలో నిన్నటి వరకు ఒక విధంగా తూకం ఉంటే ఈ రోజు మాత్రం ఎక్కువగా కిలోలు కట్ చేస్తున్నారని ఐకెపి అధికారులు రైస్ మిల్లలతో కుమ్మక్కై, ఒక్కొక్క సంచికి మూడు కిలోలు కట్ చేస్తున్నారన్నారు. క్వింటాలుకు 8 కిలోల వరకు తరుగు తీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం ఎలాంటి తరుగు లేకుండా తూకం వేయమని చెప్పినప్పటికీ ఐకెపి అధికారులు మాత్రం తమకు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయమై మాట్లాడిన తమపై దాడికి దిగుతున్నారన్నారు. ఈ విషయమై ఫోన్లో అధికారులు తెలిపిన ఐకేపీ ఏపీఎం గోపాల్ రైతులపై దాడికి పాల్పడుతున్నారని భాగయ్య అన్నారు. అనేక చోట్ల ఇలా జరుగుతున్న జిల్లాధికారులు మాత్రం తమ కుర్చీలకే పరిమితమవుతూ రైతులను కష్టాల పాలు చేస్తున్నారన్నారు. బురుగుపల్లిలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలన్నారు. ఇప్పటికైనా తూకం విషయంలో సరైన పద్ధతిలో ఐకెపి సెంటర్లను నడిపించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎల్లయ్య, ఎం లక్ష్మణ్, పి ఇట్య, పి శంకర్ ఎస్ నర్సింలు ఎం రెడ్య పి రాజు కే అశోక్ సర్దార్ సంతు సుభాష్, సంఘం నాయకులు తదితర రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసినట్లు మెదక్ పట్టణ సీఐ వెంకటేశం శుక్రవారం తెలిపారు. హల్దీ వాగు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న విషయం తెలుసుకొని ట్రాక్టర్ సీజ్ చేసి తదుపరి చర్యల కోసం మెదక్ తహసీల్దార్ కు స్వాధీనం చేసినట్లు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-నిజాంపేట

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలం కల్వకుంట గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన ఆశ రాజు కల్వకుంట నుండి ఖాజీపూర్ వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి భూంపల్లి మండలం ఖాజీ పూర్ గ్రామానికి చెందిన రాజుగా(28) మృతి చెందారు. ఘటన స్థలానికి నిజాంపేట పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని చిన్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట పోలీసులు తెలిపారు.

వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో కలపాలి



నవతెలంగాణ-రేగోడు

వీరశైవ లింగాయత్‌లను కేంద్ర ప్రభుత్వం ఓబీసీలో కలపాలని వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప అన్నారు. శుక్రవారం వీరశైవ లింగాయత్‌లు జూన్ 4న చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వీరశైలింగాయత్‌లు అందరూ జూన్ 4న చలో హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్‌లు రాచోటి సుభాష్, కోట సంగప్ప, కొలిశెట్మా చంద్రశేఖర్, తూర్పు సంతోష్, గోరుగంటి శ్రీశైలం, వడగమ నాగేష్, వెంకటాపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

చేగుంటలో చల్లని త్రాగు నీరు పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందిస్తున్నామని మాజీ వాసవి క్లబ్ చైర్మన్ అయిత పరంజ్యోతి అన్నారు. పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద చల్లని త్రాగునీరు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ చేగుంటలో ప్రతి శుక్రవారం జరిగే అంగడికి 25 గ్రామాల నుంచి ప్రజలు వచ్చి క్రయ విక్రయాలు కొనసాగిస్తారన్నారు. వేసవి తాపం దృష్టిలో పెట్టుకొని ప్రతి శుక్రవారం వారికి చల్లని త్రాగునీరు అందిస్తానని, ఎండ తీవ్రత ఇలాగే కొనసాగితే వారికి మజ్జిగ కూడా పంపిణీ చేస్తామన్నారు. ప్రజలందరూ వచ్చి ఇక్కడ దాహం తీర్చుకోవాలని, శరీరం డిహైడ్రేట్ కాకుండా కచ్చితంగా నీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయితే దివాకర్, సుధాకర్, డైరెక్టర్ రఘురాములు, కాంట్రాక్టర్ రాజు, బంటి, షకీల్, పాల్గొన్నారు.

ఓట బంధు రద్దు చేయొద్దు

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వతన్ దారులు



నవతెలంగాణ-చిలిపిచేడ్

ఓట బంధును రద్దు చేయవద్దని శుక్రవారం చిలిపి చేడ్ మండలంలోని విఆర్ఏలు, వతన్ దారులు అంత కలిసి చిలిపిచేడ్ తహసీల్దార్ ముసదిక్‌కు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అసల్ దారులకు రెగ్యులర్ చేస్తే వతన్ దారులు అంత నష్టపోతామని ఓట బంధును రద్దు చేయాలన్నారు. అసలుదారులకు రెగ్యులర్ చేస్తే ప్రతి గ్రామంలో ఎంతోమంది రోడ్డుపై పడతామని ప్రభుత్వం గ్రహించి అందరికీ సమన్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు మన్నే విభీషన్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

సంతాన లక్ష్మీ నాగ దేవతకు విశేష పూజలు



నవతెలంగాణ-వెల్దుర్తి.

మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో సంతాన లక్ష్మీ నాగదేవతకు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ప్రతి నెల ఆశ్లేష నక్షత్రంలో ఈ పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజల్లో సంతానం లేని ఐదు జంటలు పెళ్లి కావలసిన ముగ్గురు అమ్మాయిలు ఈ పూజలో పాల్గొన్నారని వారన్నారు. శివునికి నాగదేవతకు అభిషేకాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-కౌడిపల్లి

దివంగత చిలుముల ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా మండల పరిధిలోని కౌడిపల్లి గ్రామానికి ద్వారంగుల సావిత్రి దుర్గయ్య కుమార్తె యశోద వివాహానికి శుక్రవారం పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా నిరుపేద కుటుంబాలకు పుస్తె మట్టెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలను ఆదుకోవడమే తమ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్ తిరుమలేష్ , ఎస్ఎంసి చైర్మన్ జగన్, వడ్డే ఎల్లయ్య తదితరులకు పాల్గొన్నారు.

వీవోఏల వంటావార్పు

మహిళా సమైక్య కార్యాలయం నిరసన



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయం వద్ద శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వివోఏలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. విధులకు హాజరవుతున్న ఏపీఎం వెంకట స్వామిని వివోఏలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, వివోఏల మండల అధ్యక్షురాలు లలితలు మాట్లాడుతూ వివోఏల సమస్యలు పరిష్కరించాలని 40 రోజులుగా నిరసన దీక్షలు చేపడుతున్నా, వివోలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత 20 సంవత్సరాల నుంచి బ్యాంక్ అధికారులకు మహిళల సంఘాలకు అనుసంధానంగా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వివోఏల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ లేని విధంగా నిజాంపేట మండల ఏపీఎం వెంకటస్వామి, వివోఏల హక్కులను కాలరాస్తు గ్రామాలలో విఏవోల పనులను ఓటీలతో నిర్వహించేలా వారికి శిక్షణ ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై ఏపీఎం వెంకటస్వామిని వివరణ కోరగా వివోఏల పనులకు సంబంధించి ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు చేపట్టనని మాట ఇవ్వడంతో వివోఏ లు శాంతించారు. ఈ కార్యక్రమంలో రామయంపేట వివోఏ మండల అధ్యక్షురాలు అనిత, సెక్రటరీ రేణుక, సునీత, వివోఏలు రామలక్ష్మి, లావణ్య రాజు, లక్ష్మి,లాజర్, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులో అగ్నిప్రమాదం

- తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండలంలోని హస్తల్ పూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ బాలాజీ రైస్ మిల్లులో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కొందరు వ్యాపారస్తులు హస్తాల్ పూర్ గ్రామ శివారులో నూతన రైస్ మిల్లు ఈ నెల 31వ తేదీన ప్రారంభం కావలసి ఉండగా మరమ్మతులు కొనసాగుతున్నాయి ఈ క్రమంలో ఓవైపు దాన్యాన్ని నిల్వలు చేస్తుండగా మరోవైపు గోదాం నిర్మాణం కోసం వెల్డింగ్ పనులు నడుస్తున్నాయి వెల్డింగ్ నిప్పులు దాన్యం బస్తాలపై పడి మంటలు చెలరేగి ఒక్కసారిగా ధాన్యం బస్తాల నుంచి పొగలు కమ్ముకుంటు బయటికి వెలుపడ్డాయి. అక్కడ ఉన్న సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. వెంటనే నర్సాపూర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా హుటా హుటిన అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు. అయినప్పటికీ కోట్లాది రూపాయల విలువైన ధాన్యం రైస్ మిల్లు లో ఉండడంతో బస్తాలకు నిప్పంటుకున్న చోట గల ధాన్యం బస్తాలను మరొక చోటికి తరలించే ప్రయత్నం చేశారు ఒకవైపు ధాన్యం బస్తాలు నిల్వ చేస్తుండగానే మరోవైపు వెల్డింగ్ పనులు చేయడమేమిటని రైస్ మిల్లర్ యజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పకపోతే కోట్లాది రూపాయల ధాన్యం బస్తాలు అగ్నికి ఆహుతి అయ్యేదన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక తహసిల్దార్ నాగవర్ధన్ ఎస్ఐ మధుసూదన్ గౌడ్ పరిశీలించి సమీక్షించారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మెదక్ టౌన్

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్లాపూర్ యువకుడు రాజ గౌడ్ ఆయన తొమ్మిది నెలల కుమార్తె మరణంపై ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దుర్గా గౌడ్ హైదరాబాద్ నుంచి తన కుటుంబ సభ్యులతో మెదక్ వస్తుండగా కొల్చారం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దుర్గా గౌడ్ సోదరుడు రాజు గౌడ్, ఆయన కుమార్తె సంఘటన స్థలంలోనే మృతి చెందారు. తీవ్రగాయాలైన దుర్గా గౌడ్ అతని భార్యను మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన దుర్గా గౌడ్ కుమారుడు, తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతుని బంధువులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.20 వేలను మృతుని కుటుంబానికి అందజేశారు.



విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ

బీఆర్ఎస్ నాయకుడు దుర్గా గౌడ్ సోదరుడు రాజు గౌడ్, ఆయన కుమార్తె మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన దుర్గాగౌడ్, అతని భార్యకు సంబంధించిన మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడారు. ఈ ప్రమాదం తన మనసును కలిచివేసిందని, చికిత్స విషయంలో ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

నిలువ నీడలేదు తాగడానికి నీళ్లు లేవు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేటమండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. కానీ కనీస సౌకర్యాలు లేక ఎండల్లో ఉపాధి కూలీలు పనులు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని గడించెరువులో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశంలో నిలుచుండడానికి నీడ లేదని, టెంట్, తాగునీరుతో పాటు ఇతర సౌకర్యాలు లేక ఉపాధి కూలీలు ఎండల తీవ్రతకు తట్టుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనిచేసే సమయంలో ప్రమాదవశాత్తు గాయాలైతే ప్రథమ చికిత్స కిట్టు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. ఉపాధి కూలీలకు ఎండ దెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడం లేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవతో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలు వేడుకుంటున్నారు.

రైస్ మిల్లర్లతో జిల్లా అధికారుల కుమ్మక్కు

- రైతులను దోచుకుంటున్నా పట్టించుకోని ప్రభుత్వం
- దొడ్డు బియ్యం రీ సైక్లింగ్‌తో అందని పౌష్టికాహారం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు



నవ తెలంగాణ మెదక్ టౌన్

దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా మారుస్తూ అధిక లాభం పొందుతూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటూ రాత్రి రాత్రే బియ్యాన్ని వివిధ ప్రాంతాలకు తరలించినా జిల్లా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన కౌడిపల్లి మండలంలో ప్లాస్టిక్ బియ్యం పంపిణీపై మండిపడ్డారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ బియ్యాన్ని ప్లాస్టిక్ బియ్యంగా పంపిణీ చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు నిద్ర పోతున్నారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రేషన్ షాపుల్లో మంచి బియ్యాన్ని సరఫరా చేస్తున్నమని చెప్పినప్పటికీ కింది స్థాయిలో మాత్రం చాలా సంవత్సరాలు నిలువ చేసిన బియ్యాన్ని గోదాముల నుండి గ్రామాలకు తరలిస్తున్నారని అన్నారు. మెదక్ జిల్లాలో దొడ్డు బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నా పట్టించుకోకుండా తమ కుర్చీలకే అంకితం అవుతున్నారని మండిపడ్డారు. రీ సైక్లింగ్ చేసిన సన్న బియ్యం అంటూ వివిధ హాస్టళ్లకు తరలిస్తున్నా ఏమాత్రం కూడా రైస్ మిల్లర్లను తనిఖీ చేయడం లేదని వారిపైన తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్తుంటే జిల్లా అధికారులు మాత్రం అధిక లబ్ధి కోసం అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ప్రజలకు ఇటు విద్యార్థులకు పౌష్టికాహారం అందించకుండా వారి ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని అన్నారు. ఐకెపి సెంటర్లలో రైస్ మిల్లర్లు కలిసికట్టుగా అధికారులతో కుమ్మక్కై తూకం వేసే విషయంలో ఎక్కువ కిలోలు కట్ చేస్తున్నారని అన్నారు. జూన్ మాసంలోనైనా సన్న బియ్యం ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు రాత్రి వేళలో తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేసే విధంగా పోలీస్ అధికారులకు సూచించాలన్నారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రైస్ మిల్లులను, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ప్రమాదంలో గాయపడ్డ వార్డు సభ్యున్ని పరామర్శించిన ఎంపీపీ



నవతెలంగాణ-నార్సింగి

రోడ్డు పప్రమాదంలో గాయపడిని నర్సంపల్లి గ్రామ 4వ వార్డు సభ్యుడు కాత్రియాల నాగరాజును ఎంపీపీ పరామర్శించారు. కాత్రియాల నాగరాజు ద్విచక్రవాహనంపై ఈ నెల 10వ తేదిన రామాయంపేటకు తన స్వంత పని మీద వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా వెంకటాపూర్ సమీపంలో ట్రాక్టర్ ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చారు. నాగరాజును పలువురు టిఆర్ఎస్ నాయకులు కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎంపీపీ చిందం సబితా రవీందర్, మాజీ సొసైటీ చైర్మన్ తౌర్యా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్, నర్సంపల్లి గ్రామ సర్పంచ్ భారతమ్మ సత్యం, టెలికాం బోర్డ్ మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్‌లు నాగరాజును పరామర్శించిన వారిలో ఉన్నారు.

గృహ కార్మికులకు చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-సంగారెడ్డి

మెడ్విన్, జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సంయుక్తంగా సంగారెడ్డి లోని మెడ్విన్ కార్యాలయంలో గృహ కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జె. హనుమంత్ రావు మాట్లాడుతూ మానవ హక్కులను కాపాడుకోవాలంటే చుట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. గృహ కార్మికులు నమ్మకంతో నమ్మకంతో పని చేస్తారన్నారు. ప్రతి ఒక్కరు చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. మెడ్విన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు గృహ కార్మికులు అందరికి చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిదిలో గృహకార్మికులకు యూనియన్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుంన్నారు.

పాఠశాలలకు పూర్వ వైభవం తేవడమే లక్ష్యం



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా సీసీఆర్ (కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్) సంస్థ జాతీయ ఎడ్యుకేషన్ మిషన్ ప్రారంభించిందని సీసీఆర్ సంస్థ జిల్లా అధ్యక్షులు గుండ్ల శివచంద్రం అన్నారు. జాతీయ ఎడ్యుకేషన్ మిషన్‌లో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వివిధ సమస్యలపై వినతి పత్రంతో పాటు, కార్యాలయ రికార్డుల పరిశీలనకు దరఖాస్తు అందజేశారు. అనంతరం సంస్థ సెంట్రల్ కమిటి సభ్యులు శ్రీనివాస్, రాష్ట్ర మీడియా కో ఆర్డినటర్ సాజిద్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ భారత దేశంలో విద్యా ,వైద్యం ఉచితంగా అందించాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలాలను బలోపేతం చేసి పూర్వ వైభవం వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి బంగారు భవిష్యత్తు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పారదర్శక పాలన, సమసమాజ స్థాపన, అద్భుతమైన సమాజ నిర్మాణానికి సీసీఆర్ సంస్థ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇంచార్జ్ ఇలియసుద్దీన్, సభ్యులు తుమ్మ రాజు, తుమ్మ మధు, ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల యువజన ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన శ్రీకాంత్‌ను కాంగ్రెస్ పార్టీ మండల యువజన ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ మండల పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు పాటుపడాలని కోరారు. రానున్న రోజులలో పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు, ప్రజలతో మమేకమై ఉండాలని కోరారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంటరీ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, యూత్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బీనవేని రాకేష్, మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, దూలం శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చింతకింది శంకర్, యూత్ ఉపాధ్యాక్షుడు రాచూరి శ్రీనివాస్, నంగునూరి శ్రీనివాస్, ఎల్లబోయిన చందూ, బుర్ర వెంకటస్వామి, రాకేష్, ఎల్లయ్య, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో కనువిప్పు



నవతెలంగాణ-తొగుట : చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవి తాన్ని మొత్తాన్ని మార్చేస్తా యని ఎస్ఐ కరుణా కర్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి బండారుపల్లి గ్రామంలో "కనువిప్పు" కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులకు సీసీ కెమెరాల రిపేర్, మెయింటేనెన్స్, ఏసీ రిఫ్రిజిరేటర్ రిపేర్, మెయింటేనెన్స్ ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని సమయంలో పోలీసు స్టేషన్‌కు రావాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను పరి ష్కరిస్తామన్నారు. బ్యాంకు డీటెయిల్,ఆధార్ కార్డు,పాన్ కార్డు,వివరాలు ఎవరికీ తెలుపవద్దని సూచించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్సిఆర్పి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ పోర్టల్‌లో పూర్తి వివరాలు పొందపర్చాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ము తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే 100కు లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. శారద రగోత్తం రెడ్డి, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు ప్రజలు,ప్రజా ప్రతి నిధులు, పోలీస్ సిబ్బంది కళాబృందం సిబ్బంది బాల్ నర్స్,రాజు,రవీందర్,తిరుమల తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చేగుంట

అంధత్వాన్ని పారదోలలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసిందని స్థానిక సర్పంచ్ కారం టోడు మోహన్ రాథోడ్ అన్నారు. చేగుంట ఉమ్మడి మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో శుక్రవారం రెండో విడత ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కంటి పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముఖేష్ గౌడ్, వార్డు సభ్యులు పోచయ్య, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.



12వ వార్డులో పర్యటించిన గడ అధికారి

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో శుక్రవారం కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్‌తో కలిసి గడా ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి పర్యటించారు. వార్డ్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు తగిన సూచనలు చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. సిసి రోడ్లు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖ



అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పాలీసెట్ ఫలితాల్లో అభినవ్ ప్రతిభ

నవతెలంగాణ - సిద్దిపేట

పాలీసెట్ 2023 ఫలితాల్లో సిద్దిపేట పట్టణం కాళ్లకుంట కాలనీ కి చెందిన గోనె మార్కండేయులు-మమత ల కుమారుడు గోనె అభినవ్ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాలలో ఎంపీసీ స్ట్రీమ్ లో 120 మార్కులకు గాను 105 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 388 వ ర్యాంకు సాధించారు. పాలిసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన అభినవ్ ను పలువురు అభినందించారు. తమ కొడుకు సాధించిన ర్యాంక్ పట్ల తల్లిదండ్రులు సంతోషం వెలిబుచ్చారు.



నేడు 5కె రన్

- టూటౌన్ ఇన్స్పెక్టర్ రవికుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలో యువతీ యువకులను ప్రోత్సహించడానికి ఆరోగ్య పరిరక్షణ కోసం శనివారం ఉదయం 5:30 గంటలకు 5కె రన్ నిర్వహిస్తున్నామని టూటౌన్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. సిద్దిపేట పట్టణం ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నుంచి కరీంనగర్ రోడ్డు, నర్సాపూర్ ఎక్స్ రోడ్, వేములవాడ కమాన్, పత్తి మార్కెట్ కరీంనగర్ రోడ్డు, వేములవాడ కమాన్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ వరకు ఈ 5కె రన్ కొనసాగుతుందన్నారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు, సిద్దిపేట పట్టణ యువతి, యువకులు రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యువతీ, యువకులకు వేరువేరుగా ఫస్ట్, సెకండ్, థర్డ్, వచ్చినవారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూన్నమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరాల లతా మహేందర్, హుస్నాబాద్ ఎంపీపీ లకవత్ మానస సుభాష్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

భయాన్ని వదిలి ఆరోగ్యంగా జీవించండి

నవతెలంగాణ- సిద్దిపేటరురల్



మహిళలు మెన్ స్ట్రువల్ కప్పులు క్లాత్ ప్యాడ్లను వినియోగించి ఆరోగ్యంగా జీవించాలని డాక్టర్ శాంతి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో మహిళలకు ఋతుప్రేమపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుతు చక్రంపై మానవ మనుగడ ఆధారపడి ఉంటుందని భయాన్ని వదిలి ఆరోగ్యంగా జీవించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపని లక్ష్మీ మల్లయ్య ఎంపిటిసి ఎర్ర ఎల్లం, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంపీఓ హరిప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ మాధవి, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే క్రైస్తవుల అభివృద్ధి

నవతెలంగాణ- గజ్వేల్



క్రైస్తవుల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని గజ్వేల్ మార్కెట్ డైరెక్టర్, యూసీఎఫ్, రూబెన్, బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ క్రైస్తవ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట లో క్రైస్తవుల సమాధుల కోసం పెద్ద మనసుతో 5 ఎకరాలు భూమి కేటాయించి, సమాధుల పునర్నిర్మాణం కోసం రూ.50 వేలు కేటాయించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కాకముందు కేవలం 12 మైనారిటీ గురుకులలు మాత్రమే ఉండేవని 2008-2014 వరకు కేవలం 812 కోట్లు కేటాయించారని, అదే తెలంగాణ రాష్టం సాధించాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 192 గురుకులాలు ఏర్పాటు చేసిందని ఇప్పుడు మొత్తం 204కు పెరిగిందనీ అందులో ఒక లక్ష 14 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ పిల్లల బౌవిషత్ ద్రుష్టి పెట్టి 121 రెసిడెన్సియల్ స్కూల్ లను జూనియర్ కాలేజ్ లుగా అప్లోడ్ చేసిందని అలాగే మైనారిటీ ప్రధాన పండుగలైన క్రిస్మస్, రంజాన్ ప్రభుత్వ పండుగలుగా నిర్వహిస్తుందని ఈ సందర్భంగా కొత్త బట్టలు కానుకగా అందిస్తుందని,మసీద్ లకు చర్చి లకు ప్రత్యేక నిధులు ఇస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2022-2023 బడ్జెట్ లో మైనారిటీలకు 1728.70 కేటాయించగా ఈ బడ్జెట్ లో తెలంగాణ సర్కార్ మాత్రం ఏకంగా 2200 కోట్ల నిధులు కేటాయించిందని, హైదరాబాద్ లో 2ఎకరాల స్థలం, 10 కోట్ల నిధులు కేటాయించినట్టు వారు చెప్పారు. సమాధుల స్థలం కొరకు 60 ఎకరాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అనీ వివరించారు. భారతదేశంలో మైనారిటీల అభివృద్ధి కేవలం బి.ఆర్.యస్.పార్టీ తోనే సాధ్యం అనీ,భారత రాజ్యాంగం ప్రకారం 100 శాతం లౌకిక ప్రజస్వామ్య దేశం గా అభివృద్ధి చెందాలంటే దేశ్ కి నేత కేసీఆర్ తోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అధ్యక్షులు పి. యాకోబు, సీసీటి చైర్మన్ సత్యనందం, యు సి టిఫ్ కోశాధికారి జయంత్, ప్రధాన కార్యదర్శి మాణిక్య రావు, వైస్ ప్రెసిడెంట్ క్రీస్టఫర్, దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు రాజీవ్ జోసెఫ్, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ నవీన్,బిషప్ జన్ను యిర్మీయా,పాస్టర్ పీటర్, జయంత్, చింత మనిషే, తదితరులు పాల్గొన్నారులి

విద్యార్థి, యువజన, సోషల్ మీడియా అధ్యక్షుల ఎన్నిక




నవతెలంగాణ-తొగుట

యువకులు క్రియాశీలకంగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కాన్గల్ పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి అన్నారు. శుక్రవారం గుడికందుల, గోవర్ధనగిరి గ్రామాలలో బీఆర్ఎస్ విద్యార్థి, యువజన, సోషల్ మీడియా కమిటీలు అధ్యక్షులను ఎన్నుకున్నారు. గుడికందుల గ్రామంలో యూత్ అధ్యక్షునిగా గోనెపల్లి యాదగిరి గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా మారుపల్లి అరవింద్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షునిగా కొలుపుల బీరయ్య, గోవర్ధ నగిరి గ్రామ యూత్ అధ్యక్షునిగా మండల కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా ఉప్పరి నరే ష్, సోషల్ మీడియా అధ్యక్షునిగా నంట సతీష్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, పరమేశ్వర రెడ్డి, బండారు రమేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, నాయకులు సురేష్ గౌడ్, బైరగౌడ్, బైరారెడ్డి, కోల శ్రీకాంత్, బోయిని బాలరాజు, బోయిని శ్రీనివాస్, రాజశేఖర్, రమేష్ గౌడ్, కృష్ణ సర్పంచ్‌లు గంగనిగాళ్ల మల్లయ్య, తోయేటి ఎల్లయ్య, నాయకులు బాలరాజు పాల్గొన్నారు.

గుండెపోటుతో వృద్ధుడి మృతి

నవతెలంగాణ -దౌల్తాబాద్



గుండెపోటుతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇంద్రుప్రియల్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన సూరంపల్లి పోచయ్య ఎలియాస్ బద్దిపోచయ్య(60) గుండెపోటుతో బాధపడుతుండగా వెంటనే అతన్ని కుటుంబ సభ్యులు వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఇంట్లోనే మృతి చెందాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

- ఉమ్మడి జిల్లా జేఏసీ నాయకురాలు బాలనర్సవ్వ డిమాండ్

నవతెలంగాణ-నంగునూరు

పంచాయితీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఉమ్మడి జిల్లా జేఏసీ నాయకురాలు బాలనర్సవ్వ డిమాండ్ చేశారు. పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలోపంచాయతీ కార్యదర్శి చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. పంచాయితీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకురాలు బాలనర్సవ్వ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. పీఆర్సీలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌ను వేతనంగా చెల్లించాలన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును



కేటాయించాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా అవసర ప్రాతిపదికన పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతీ నెలా రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని,జీవో నెం.51ను సవరించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. వివిధ కేటగిరీలన్నింటిని కొనసాగించాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. వారికి పంచాయితీ అసిస్టెంట్‌లుగా నామకరణం చేయాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. 8 గంటల పనిదినాన్ని అమలుచేయాలి. ఆదివారం, పండుగ సెలవులు, జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను అమలుచేయాలన్నారు. కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలన్నారు. కార్మికులకు సంబంధించిన అంశాలలో ప్రజాప్రతినిదుల కుటుంబ సభ్యుల జోక్యాన్ని అరికట్టాలన్నారు. అలా జోక్యం చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, దేవవ్వ,నర్సింలు. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వరిదాన్యం కొనుగోలు మరింత వేగవంతం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

వరి ధాన్యం కొనుగోలు విషయంలో మరింత వేగవంతం చేయాలని, తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో పని చేస్తున్న కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో ఆర్డిఓ విజేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మ రావు, జిల్లా మేనేజర్ హరీష్ కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో రైతులతో కొనుగోలు జరుగుతున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో దాదాపు 35 కొనుగోలు కేంద్రాలు ఉండగా రైతులు తెచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలిస్తుండగా మిగతా ధాన్యాన్ని ఇంకా త్వరగా ఎటువంటి ట్రాన్స్‌పోర్టు సమస్య తలెత్తకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించేందుకుగాను వ్యవసాయ మార్కెట్‌లోనే గోడౌన్ ముట్రాజు పల్లి సమీపంలోని ఒక గోడౌన్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అదే విదంగా అహ్మదీపూర్‌లోని స్థానికంగా ఉన్న గోడౌన్‌లో కూడా ధాన్యాన్ని లోకల్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా త్వరగా



తరలించేందుకుగాను అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు..రైతులు పండించిన ధాన్యం మొత్తం ఒకేసారి కొనుగోలు కేంద్రాలకు చేరుకోవడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఆలోచించడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రంలలో గన్ని బ్యాగుల కొరత లేకుండా నిరంతరము పర్యవేక్షణ చేస్తూ అవసరమైన వారికి నేరుగా గన్ని బ్యాగులు పంపించే విదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ సూపర్వైజర్ మహిపాల్, ఐకేపీ ప్యాక్స్ అధికారులు రైతులు ఉన్నారు.

ముగిసిన కంటి వైద్య శిబిరం సేవలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలో కంటి వైద్య శిబిరం సేవలు పూర్తయినట్లు హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం వంగ రామయ్య పల్లిలో కంటి వెలుగు విజయవంతంగా పూర్తి చేసుకోవడం పట్ల వైద్యాధికారులతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వంగ విజయలక్ష్మి, తరాల లత, ఇస్లావత్ రజిత, లవుడ్యా స్వరూప,ఎంపిటిసి పిట్టల శ్రావణి, డాక్టర్ సౌమ్య , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం



నవతెలంగాణ-నంగునూరు

దేశంలోనే రైతు సంక్షేమ రాష్ట్రంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య తెలిపారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్‌పేట, పాలమాకుల, ముండ్రాయి గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్‌తో పాటు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తూ ధాన్యం పోయిన వెంటనే వారంలోపు రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం పట్ల రైతులు హర్షిస్తున్నారని అన్నారు. వర్షాల వల్ల రైతులకు ఇబ్బంది కలగకుండా హమాలీలు తొందరగా పనులు జరపాలని ఐకెపి సిబ్బందికి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వాల్లో రైతుల గోస ఎనలేనిదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ సహకారంతో హరీష్ రావు కృషితో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి తెలంగాణ ప్రాంత రైతులకు ఒక వరం లాంటిదని కొనియాడారు. ఇప్పటి వరకు నంగునూరు మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో 2,179 మంది రైతుల నుంచి 87,190 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఏర్పడ్డ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమలాకర్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమాల్ షరీఫ్, రంగు రాజు గౌడ్, ఎంపీటీసీ జాజాల సుమలత చందు, మైనార్టీ మండల అధ్యక్షుడు ఇజారుద్దీన్, కనకరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సేవ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని వేలూరు గ్రామంలో శుక్రవారం రైతు సేవ కేంద్రాన్ని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జీలుగా విత్తనాలను 65 శాతం సబ్సిడీతో అందజేస్తుందని, రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని శేషశయన మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువుల వాడకం వలన రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని అన్నారు. జీలుగా విత్తనాలను వరి కోత తరువాత పొలానికి ఒక నీటితడి ఇచ్చి పొలంలో చల్లుకొని 45 రోజుల తరువాత కలియదున్నడం ద్వార భూమిలో నత్రజని శాతం పెరిగి భూమి సారవంతం అవుతుందని తెలిపారు. ఒక బస్తా జీలుగా విత్తనాలు



(30 కిలోలు 845 రూపాయలు) 2.20 ఎకరాల విస్తీర్ణంలో చల్లుకోవచ్చని అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జెడ్పిటిసి బాలమల్లు యాదవ్, ఏపీపీ లత రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, వేలూరు సర్పంచ్ పాపిరెడ్డి, ఎంపీటీసీ సందీప్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు, ఏఈఓ క్రాంతి కుమార్, మధుసూదన్ ,మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా జేఏసీ చైర్మెన్ తునికి మహేష్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్ : తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 50 వేల మంది కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా జేఏసీ చైర్మెన్ తునికి మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణరావుపేట గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది పంచాయితీ కార్యదర్శి కిషన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ స్వచ్ఛ తెలంగాణలో అగ్రగామిగా నిలిచిన సఫాయి కార్మికులకు సెల్యూట్ కొడితే సరిపోదని, జీవో నెంబర్ 60లో పేర్కొన్న విధంగా వెంటనే 19 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా వెయ్యి రూపాయలు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన సరిపోదన్నారు. రాష్ట్రంలో పంచాయతీ కార్మికులందరికీ వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని విధి నిర్వహణలో మరణించిన కార్మిక కుటుంబానికి రూ.10



లక్షలు, సాధారణ మరణానికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని లేనిచో కార్మికుల ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాకం బాలు, కార్మికులు ప్రశాంత్, వెంకటయ్యకారోబర్ రాజలింగం, లక్ష్మి పాల్గొన్నారు.

ఐకెపి వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వివోఎల సమ్మె18వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఐకెపి వీఒఎల సంఘం నాయకులు నికిత కనకయ్యలు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు లోన్లు సౌకర్యం కల్పించి బ్యాంకు లింకేజీలు చేయడం, వడ్డీ లేని రుణాలు ఇప్పించడం ద్వారా లోన్ ఇప్పించి డ్వాక్రా మహిళల కుటుంబాల అభివృద్ధికీ దోహద పడటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సమావేశాలకు డ్వాక్రా మహిళలు తీసుకెళ్లడం జరుగుతుందని ప్రభుత్వ పథకాలను గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి సమావేశంలో తమల్ని భాగస్వామ్యం చేసి రాష్ట్ర అభివృద్ధి తోడ్పడుతుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక పథకాల కారణమైన మమ్మల్ని కనీసం పట్టించుకోవడంలేదన్నారు ఎన్ని చేసినా తమకు కనీస వేతనాలు అమలు జరపకపోవడం విచారకరమన్నారు కనీస వేతనాలు అమలు చేయాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లతా, రాజు, బిక్షపతి, అండాలు జ్యోతి, సంతోష్, శ్రీనివాస్ నర్సింలు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఆత్మీయ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో బీఆర్ఎస్‌వీ నాయకులు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్వీ సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు కొడెల నరేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం, తడకపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్వీ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే లక్ష ఉద్యోగాలను భర్తీ చేసిందని 95% స్థానికతను సాధించామన్నారు. అనంతరం బీఆర్ఎస్వీ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చందు, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఫణిందర్ 18 మంది కమిటీని నియమించారు.



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ భాస్కర్, ఎంపిటిసి శ్రీనివాస్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి గణేష్, సమన్వయకర్త విజయ్, వాటు ప్రశాంత్, శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అభివృద్ధి కమిటీలను శుక్రవారం ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు మద్దూరు ప్రాథమిక కేంద్రం డాక్టర్ రజిత విలేకరులకు తెలిపారు. జన ఆరోగ్య సమితి కమిటీ పనిచేయుట గురించి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీ సమావేశం ప్రతి మూడవ శనివారం ప్రతి నెల జరుగుతుంది కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలపై బడ్జెట్ పై సమావేశమై నిర్ణయాలు తీసుకుంటారని ఆమె తెలిపారు. కమిటీ చైర్ పర్సన్‌గా ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, కో చైర్ పర్సన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సౌమ్య, మెంబర్ సెక్రటరీ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే రజిత,మెంబర్స్ కమిటీ సభ్యులు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ,వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం,మద్దూరు సర్పంచ్ కే జనార్ధన్ రెడ్డి, ఎంపిటిసి బి కనకవ్వ,ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడు, తహసిల్దార్ ఎల్ భూపతి, ఎంఈఓ ఎం నరసింహారెడ్డి ,చైర్ పర్సన్ ఆఫ్ జాస్ సబ్ హెల్త్ సెంటర్ అర్జున పట్ల సర్పంచ్ బీ మధుసూదన్ రెడ్డి ,చైర్ పర్సన్ ఆఫ్ గ్యాస్ సబ్ హెల్త్ సెంటర్ దూల్మిట్ట సర్పంచ్ దీపిక వేణుగోపాల్ రెడ్డి ,ఏ ఈ పి ఆర్ వినయ్ రెడ్డి ,టీవీ సర్వైవర్ సిహెచ్ బిక్షపతి మెడికల్ ఆఫీసర్ పీహెచ్సీ స్టాఫ్ నర్స్ మాధవి పిహెచ్సి సూపర్వైజర్ సిహెచ్ శేషగిరి తదితరులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.



మల్లన్న ఆలయం వద్ద భక్తులకు తప్పిన నీటి తిప్పలు

- కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద చాట్లపల్లి గ్రామ సర్పంచ్,సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్ తన సొంత ఖర్చులతో బోరువేయగా రాచర్ల లక్ష్మణ్ మోటార్ బిగించడం జరిగింది. వీరిద్దరి సహాయంతో దేవాలయం వద్ద త్రాగునీరు భక్తుల అందించడం జరిగింది. దేవాలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బయట ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దేవాలయం వద్ద ఇలాంటి సేవ చేసే అదృష్టం రావడం సంతోషంగా ఉందని దాతలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు దాహార్తిని తీర్చడం దేవుడిచ్చిన వరం లాగా భావిస్తున్నామన్నారు

వరి నారుమడులు ముందస్తుగా పోసుకోవాలి

- ఎడీఏ అనిల్ కుమార్

నవతెలంగాణ-మర్కుక్

రైతులు ముందస్తుగా వరి నాట్లు వేసుకోవడానికి రోహిణి కార్తిలోనే నారుమడులు పోసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మర్కుక్ రైతు వేదికలో ఈ వానాకాలం చేపట్టవలసిన వ్యవసాయ పనులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులను బట్టి వరి పంటను ముందస్తుగానే సాగు చేయాలని రోహిణి కార్తిలోనే నార్లు పోసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జనుము జీలుగు వంటి పచ్చిరొట్ట ఎరువులను రైతులు వేసుకోవాలని సూచించారు. విత్తనాలు 65 శాతం రాయితీపై ప్రభుత్వం అందజేస్తుందని ఈ పచ్చి రొట్టె ఎరువులు వేయడం వల్ల ఎకరానికి పదిటన్నుల పచ్చిరొట్ట లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, విష్ణువర్ధన్, అశ్విని, రైతులు పాల్గొన్నారు.



5కే రన్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నంగునూరు



కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ నెల 28న ఉదయం ఐదు గంటలకు రాజగోపాల్ పేట పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ 5 కి.మీ.రన్ ఉంటుందని ఎస్సై ఎల్. రాజు గౌడ్ తెలిపారు. నంగునూరు గ్రామం నుంచి మగ్దుంపూర్ ఎక్స్ రోడ్ వరకు అక్కడి నుంచి తిరిగి నంగునూరు వరకు ఉంటుందన్నారు. నంగునూరు మండల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేయాలని రాజగోపాల్ పేట పోలీసులు తెలిపారు.

చౌదర్‌పల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ప్రారంభించారు. అన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. ఒక యజ్ఞంలా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులెవ్వరు కూడా ఇబ్బంది పడవద్దన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థి ఆత్మీయ సమేళనం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో 2వ వార్డ్ నర్సాపురంలో విద్యార్థులతో ఆత్మీయ సమేళనం నిర్వహించి, నూతన వార్డు కమిటీ వేసినట్లు బీఆర్ ఎస్‌వి పట్టణ అధ్యక్షుడు గరిపల్లి మహిపాల్ గౌడ్, కౌన్సిలర్ నాయిని చంద్రం, సమన్వయ కర్త ఇరుగంటి రమేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు సిద్దిపేట నియోజకవర్గాన్ని విద్యా క్షేత్రంగా మార్చారని, యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో కంపెనీలతో మాట్లాడి ఫ్యాక్టరీలు తెస్తున్నారన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా అమ్మిగళ్ల రమేష్, ఉపాధ్యక్షుడు కర్రోల ప్రణయ్, ప్రధాన కార్యదర్శి వంశీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 2వవార్డ్ అధ్యక్షుడు రాజబోయిన రమేష్, మాజీ కౌన్సిలర్ బండారి నర్సింలు, డాబా యాదగిరి, గంధం రాజు, దరపల్లి శ్రీను, పెర్కమధు, రాము. , వంశీ, సతీష, కిషోర్, గోపి, నరేష్, రమేష్, శ్రీనివాస్, రమేష్, పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయానికి రూ.50 వేల విరాళం అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి రూ.50 వేల విరాళం అందించారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అందించారు. ఆలయ కమిటీ వంటేరు ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పిట్టల రాజు మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేశం, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, ఆత్మ డైరెక్టర్ ఐలయ్య, ధర్మారం నాయకులు కృష్ణ గౌడ్, శ్రీశైలం, ప్రశాంత్, రాజు, పోచయ్య, కృష్ణ, మల్లేష్, శ్రీరాములు, ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యం

నవ తెలంగాణ-మద్దూరు



గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి అన్నారు. వల్లంపట్ల గ్రామంలో విద్యుత్ అధికారుల సహకారంతో బస్టాండ్ నుంచి బైరాన్ పల్లి వెళ్లే దారిలో ఉన్న ఇండ్లకు నూతనంగా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిప్పతి మహేందర్ గ్రామ పెద్దలు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దగుండవెల్లి రైతువేదికలో ఫామాయిల్‌పై అవగాహన

హార్టీకల్చర్ అధికారి ఆర్ బాలాజీ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఫామాయిల్ సాగుతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని దుబ్బాక ఆయిల్ ఫామ్ హార్టీకల్చర్ అధికారి ఆర్ బాలాజీ తెలి పారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెళ్ళి గ్రామంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులంతా తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్‌తో పాటు అధిక లాభాలు ఉంటాయన్నారు. ఒక ఎకరానికి సరిపడా నీటితో 5 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చని రైతులకు సూచించారు. తక్కువ నీటితో ఎక్కువ సాగు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీతో మొక్కలు ఇచ్చి డ్రిప్ సౌకర్యం కల్పించడంతో పాటు అనునిత్యం ఆయిల్ ఫామ్ సాగును పరిశీలిస్తున్నామన్నారు. నంగునూరులో ఫామాయిల్ ఆయిల్ తోటలలో గేలలు స్టార్ట్ అవుతున్నాయని అన్నారు. రైతులకు రాయితీ సౌకర్యాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటికే పెద్దగుండవెల్లి గ్రామంలో ఫామాయిల్ సాగు తీరు బాగుందని, మరింత మంది గ్రామ రైతులు సాగు చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పలువురి రైతులకు కలిగిన సందేహాలను నివృత్తి చేశారు. దుబ్బాక మండల వ్యవసాయాధికారి ప్రవీణ్, ఎంపీటీసీ పరికి రవి, సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చిన్ని సంజీవ్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నక్కల నక్కల రాఘవ రెడ్డి, ఆయిల్ ఫీల్డ్ ఆఫీసర్ రాకేశ్, ఏఈవో అరుంధతి, సిఎస్‌ఏ ప్రతినిధి శ్రీశైలం, రైతు సంఘం సీఈవో కే . యాదగిరి, గ్రామ రైతులు ఉన్నారు



సభ్యత్వాలు నమోదు చేసుకుంటే రైతులకు మేలు

సిఎస్‌ఏ ప్రతినిధి శ్రీశైలం

దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామ రైతు వేదికలో శుక్రవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిఎస్‌ఏ ప్రతినిధి శ్రీశైలం మాట్లాడుతూ రైతు సంఘంలో సభ్యత్వాలు నమోదు చేసుకుంటే రైతులకు జరిగే లాభ నష్టాల గురించి అవగాహన కల్పించామన్నారు. వర్షాకాలంలో కావేరి చింటు (సన్న రకం) వరిని రైతులు సాగు చేస్తే ఆ కంపెనియే రైతు నుంచి క్వింటాల్ రూ.2500/- చొప్పున కొనుగోలు చేయనుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దుబ్బాక మండల ఉద్యాన, వ్యవసాయాధికారులు, ప్రజా ప్రతినిధులు రైతు సంఘం సీఈవో కే.యాదగిరి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నక్కల నక్కల రాఘవ రెడ్డి, గ్రామ రైతులు నిమ్మ సత్తి రెడ్డి, దామోదర్ రెడ్డి, స్వామి , ముత్యం రెడ్డి,పెంటి కిషన్, మల్లేశం, బుచ్చగౌడ్ తదితరులున్నారు

హస్తంలో క్యాడర్.. బీజేపీలో కార్యకర్తలు లేరు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ ... బీజేపీ పార్టీకి కార్యకర్తలు లేరని రానున్న రోజుల్లో దుబ్బాకలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని పోతారెడ్డిపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీఆర్ ఎస్వీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ పాపని సురేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం అక్బరుపేట్ భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట్ గ్రామంలో బీఆర్ ఎస్వీ, యువత, సోషల్ మీడియా, కమిటీల నిర్వహణ కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. ఈ కమిటీలో పోతారెడ్డిపేట్ గ్రామ బీఆర్ ఎస్ యువత అధ్యక్షుడిగా కాకి గణేష్, ఉపాధ్యక్షుడిగా దమ్మగౌని యాదగిరి, ఒర్రెల్లి స్వామి,ప్రధాన కార్యదర్శిగా రెడ్డి సాయి క్రిష్ణ ఎంపిక కాగా సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఎర్రోళ్ల రాజు, ఉపాధ్యక్షులుగా బండి శ్రీనివాస్ గౌడ్, జూకంటి స్వామి రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కాకి కొండల్ నియమితులయ్యారు. ఇక విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పుట్ల గారి నవీన్, ఉపాధ్యక్షులుగా చిట్టబోయిన భాను, చింతల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా, చెక్క నవీన్‌లను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్ పాపని సురేష్ గౌడ్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేదు, బీజేపీ పార్టీకి కార్యకర్తలు లేరని అన్నారు. భవిష్యత్‌లో ఈ రెండూ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రానున్న రాబోయే రోజుల్లో ఈ రెండు



పార్టీలను బొంద పెట్టె పరిస్థితి నెలకొందన్నారు. తామంతా ప్రభాకరన్న బాట నడిచి దుబ్బాక అభివృద్ధికి, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభాకర్ రెడ్డి గెలుపు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోతారెడ్డిపేట్ ఉప సర్పంచ్ కమ్మరి రవి, కూడవెళ్లి దేవాలయం పాలక మండలి సభ్యుడు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టబోయిన యాదగిరి, సీనియర్ నాయకులు డాక్టర్ కృష్ణ, మిరుదొడ్డి ఏఎంసీ డైరెక్టర్ అబిలాశ్ రావ్, మాజీ డైరెక్టర్ దుబ్బాక దయాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వీవోఏల పట్ల కపట ప్రేమ



నవతెలంగాణ-మిర్‌దొడ్డి

వివోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, వివోఎల మండల అధ్యక్షురాలు యమునా, మహేశ్‌లు అన్నారు. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వివోఏలకు కనీస వేతనం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో వివోఏల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. 40 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వానికి వివోఏలు విన్నవించినా పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే విఓఎలకు రూ.26 వేల కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ నెల 29 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు సత్తిరెడ్డి స్వప్న, జమున, మంగమ్మ, లావణ్య,కనకయ్య, వెంకటలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ- దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇంద్రుప్రియల్ రెవెన్యూ అధికారి రామారావు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన జ్ఞాపకార్థం శుక్రవారం రామారావు తనయుడు మాజీ ఎంపిటిసి లలిత కృష్ణారావు వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. మొదటి రోజు 30 టీములు పాల్గొన్నాయి. ఆట వస్తువులను కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి తాజా మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి నిర్వాహకులకు అందజేశారు.



కార్యకర్తలకు అండగా ఉంటాం

రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి



నవ తెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని రాయపోల్ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం టెంకంపెట్ గ్రామంలో కార్యకర్త జోగు స్వామికి మాతృవియోగం కలగగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కుటుంబాన్ని ఆదుకునే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు, కొత్తపల్లి ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు స్వామి,మల్లేశం,నర్సింలు, రమేష్, సురేష్ ,తిరుపతి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతదేహానికి ఆరేపల్లి నివాళులు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పుర్మ రామచంద్రా రెడ్డి శుక్రవారం మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ హజరై మృతదేహానికి పూలమాల వేసి నివాలర్పించారు. అనంతరం గుండారం గ్రామానికి చెందిన రొల్ల లక్ష్మి మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎఎంసీ చైర్మన్ పోచయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ కొని మహిళ మృతి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని హెచ్ కె ఆర్ సంస్థలో రోజువారి కూలిగా పని చేస్తున్న కొండపాక గ్రామానికి చెందిన వీరబోయిన లక్ష్మి మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. డివైడర్ పై కలుపు మొక్కలను శుభ్రం చేస్తుండగా అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందగా జప్తి నాచారం గ్రామానికి చెందిన బాలలక్ష్మి కి గాయాలు కావడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్రీటౌన్ సిఐ భాను ప్రకాష్ తెలిపారు.

బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-మద్దూరు



సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి సి ఈ ఆర్ ఐ ద్వారా సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు మద్దూరు ఎస్సై నారాయణ శుక్రవారం విలేకరులకు తెలిపారు. మండలంలోని రేబర్తి గ్రామంలో ఈనెల 17వ తేదీన దేవరుప్పల మండలం సింగరాయ పల్లి గ్రామానికి చెందిన సంపత్ అనే వ్యక్తి రేబర్తి గ్రామంలో శుభకార్యానికి వెళ్లి వస్తున్న క్రమంలో తన జేబు నుండి సెల్ ఫోన్ పడిపోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. సిఈఆర్ఐ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించి సెల్ ఫోన్ యజమాని సంపత్‌కు అప్పగించినట్లు తెలిపారు. మండలంలో ప్రజలు ఎవరిదైనా మొబైల్ ఫోన్ పోయిన వెంటనే మద్దూరు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన తెలిపారు

ప్యాడి క్లినర్లు అందజేసిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో శుక్రవారం చిగురు మామిడి మండలానికి 12 లక్షల విలువ గల 20 ప్యాడి క్లీనర్ లను పి ఎ సి, ఐ కే పి, డి సి ఎం ఎస్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎడబొయిన రజిని తిరుపతి రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుతుప్రేమపై అవగాహన



నవతెలంగాణ దుబ్బాక

దుబ్బాక పట్టణంలోని వైశ్య భవన్లో డాక్టర్ శాంత కుమారి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వనిత భూమి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఋతు ప్రేమ కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు మహిళల ఆరోగ్యాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి మంగళవారం మహిళ ఆరోగ్యసేవలతో పాటు "ఋతు ప్రేమ" సేవలు అందనున్నట్లు తెలిపారు. మహిళలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మహిళలకు మెట్రోల్ కప్స్ ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,కౌన్సిలర్లు దేవుని లలిత చంద్రయ్య, లొంక రాజవ్వ లచ్చయ్య,ఆర్ పి లు ఆశాలు మహిళలు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ

నవతెలంగాణ దుబ్బాక రూరల్



ఫైలేరియా నివారణకు ప్రభుత్వం చర్యలుచేపడుతుందని చికోడ్ గ్రామ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల ఆదేశాల చికోడ్ గ్రామంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మందులు అందిస్తూ... వ్యాధి తీవ్రతరం కాకుండా నియంత్రించడానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ఇక ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు పింఛన్ ఇవ్వడంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ, ఆశవర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు

విప్లవకవి, నక్సల్స్ భావజాల రచయిత సహదేవరెడ్డి ఏమైనట్టు?

కుటుంబ సభ్యులను పరామర్శించిన విమలక్క

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ కు చెందిన విప్లవకవి, నక్సల్స్ భావజాల రచయిత రిక్కల సహదేవరెడ్డి కనిపించకుండా పోయి 35 సంవత్సరాలు గడుస్తున్నా శవం కూడా తమకు లభించలేదని,సహ దేవ రెడ్డి ఏమైనటీని అరుణోదయ సాంస్కృతిక సమైక్య చైర్మన్ విమలక్క ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సహదేవ రెడ్డి కుటుంబ సభ్యులను విమలక్క బృందం పరామర్శించారు. 35 సంవత్సరాల క్రితం తమ సహోదరుడు సహదేవరెడ్డి ఎదుర్కొన్న ఇబ్బందులను, కనిపించకుండా పోయిన విషయాన్ని సహదేవ రెడ్డి సహోదరణిలు విమలక్కకు చెబుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఇంట్లో ఉన్న సహదేవరెడ్డి చిత్రపటాన్ని చూసిన విమలక్క ఆనాటి రోజులను గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. సహదేవ రెడ్డి రచించిన రక్తచలన సంగీతం పుస్తకం ఇటీవల ఓచోట లభ్యమైందని ఆ పుస్తకాన్ని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అందించామని జనశక్తి అగ్రనేత అమర్ తెలిపారు. అమరవీరుడు సహదేవరెడ్డి రచించిన ఈ పుస్తకాన్ని ఈనెల 28వ తేదీన హైదరాబాద్ లో తిరిగి ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. ఈ పుస్తకాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించి ఆవిష్కరణకు రావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి సహదేవరెడ్డి కుటుంబ సభ్యులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, రచయితలు, తదితరులు ఉన్నారు.





బెల్లి లలిత కృషి మరువలేనిది

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ కోసం సుదీర్ఘకాలంగా జరిగిన పోరాటంలో బెల్లి లలిత కృషి మరువలేనిదని అరుణోదయ సాంస్కృతిక సమైక్య కన్వీనర్ విమలక్క అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరురాలు, తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత 24 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అరుణోదయ సాంస్కృతిక సమైక్య కన్వీనర్ విమలక్కతో పాటు పలువురు నాయకులు బెల్లి లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్లి లలిత ఏ ఆశయం కోసమైతే తపించిందో ఆ ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అన్నారు. నేడు కులాలుగా, మతాలుగా విభజన రేఖలు గీసి మనకు మనకే తాకులాటలు పెట్టే దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కుల వర్గ రహిత సమాజం కోసమే అందరం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సాగు ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించాలి

జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ

నవ తెలంగాణ - సిద్దిపేట

అకాల వర్షాల బారిన పడకుండా , వడగండ్ల వాన వల్ల రైతులు నష్టపోకుండా ఉండడానికి ముందస్తు సాగు ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించాలని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో జరిగిన 2,3,4,(వ్యవసాయం గ్రామీణ అభివృద్ధి విద్య మరియు వైద్యం) స్థాయి సంఘ సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలస్యంగా వరి నాట్లు వేయడం వల్ల యాసంగి సీజన్లో వడగండ్ల వాన వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని, ముందుగానే వరినాట్లు వేసినట్లయితే వరి కోతలు తొందరగా పూర్తయి అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు. ఈ విషయంలో రైతులకు కలిగే సందేహాలను నివృత్తి చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు చొరవ చూపాలని అన్నారు. వానకాలం వరి నారు రోహిణి కార్తిలో, యాసంగి వరినారు అనురాధ కార్తీలో పోసినట్లయితే త్వరగా నాట్లు పడి రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నిరంతరం



జిల్లా అధికారులు సమన్వయం చేస్తూ ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించడానికి అవసరమైన వాహనాలను (లారీలను) అందేలా ట్రాన్స్పోర్ట్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. మంత్రి హరీష్ రావు ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. అవసరమైన ఆయిల్ ఫామ్ మొక్కలు జిల్లాలోని నర్సరీలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జూన్ రెండవ నుండి 21 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను తెలంగాణ కీర్తి ప్రతిష్టతలను ప్రతిబింబించే విధంగా జరిగేటట్టు ప్రజాప్రతినిధులు , అధికారులు కృషి చేయాలన్నారు. మన ఊరు మనబడి ద్వారా జిల్లాలో జరుగుతున్న పనులను విద్యా సంవత్సరం ప్రారంభం లోపు పూర్తిచేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాను ఉత్తమ స్థానంలో నిలిపేందుకు కృషిచేసిన జిల్లా విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించడానికి నిరంతరం ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రోత్సహిస్తూ ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా మంత్రి హరీష్ రావు కి విద్యార్థుల, తల్లిదండ్రుల పక్షాన జిల్లా ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ స్థాయి సంఘ సమావేశానికి వైస్ చైర్మన్ రాజిరెడ్డి అధ్యక్షత వహించగా, విద్య మరియు వైద్య ఆరోగ్య స్థాయి సంఘాలకు జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ అధ్యక్షతన జరిగాయి. సమావేశాల్లో జడ్పిటిసిలు లింగాయపల్లి యాదగిరి, కుంబాల లక్ష్మి, పంగా మల్లేశం, అనంతుల అశ్విని, గిరి కొండల్ రెడ్డి, జెడ్పి సీఈఓ రమేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు 100 సీట్లు మంజూరు

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా వైద్య రంగంలో రోజు రోజుకు ముందుకు దూసుకుపోతున్నది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు కావడంతో వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించింది. సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు 2023%--%2024 విద్యా సంవత్సరానికి గాను ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ 100 సీట్లను మంజూరు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. సిద్దిపేట జిల్లాలో 2021%--%2022 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం 100 మంది నర్సింగ్ విద్యార్థులు, 2022%--%2023 విద్యా సంవత్సరానికి 100 మంది నర్సింగ్ విద్యార్థులు అడ్మిషన్ తీసుకుని ప్రస్తుతం మొత్తం 200 మంది నర్సింగ్ విద్యార్థులు నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సీట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కాగా ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ కోటాలో సీట్లు మంజూరు కోసం కళాశాల యాజమాన్యం దరఖాస్తు చేయగా ఈ నెల 8వ, 9న రెండు రోజులు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ అధికారులు సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన వసతి సదుపాయాలు, నాణ్యతా ప్రమాణాలు ఉన్నాయా ? లేవా ? అనే అంశాలను తనిఖీ చేశారు. ద్విసభ్య అధికారులతో కూడిన బృందం నర్సింగ్ విద్యార్థుల థియరీ క్లాసులతో పాటు, ప్రాక్టికల్స్ చేయడానికి అవసరమైన కనీస సౌకర్యాలు, సదుపాయాలపై నాసర్‌పూర అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి , వసతులపై ఆరా తీసి సమర్పించిన నివేదిక ఆధారంగా సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ 100 సీట్లను మంజూరు చేసింది. ప్రత్యేకించి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రత్యేక చొరవ, కృషితో సిద్దిపేటలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు కావడంతో నర్సింగ్ విద్యను అభ్యసించే వారికి ఎంతో ఊరట లభించినట్లు అయ్యింది.

రూ.50 కోట్లతో శాశ్వత భవన నిర్మాణం

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు కావడం , రూ.50 కోట్ల వ్యయంతో సుమారు 3 ఏకరాల విస్తీర్ణంలో ఆరు ఫ్లోర్‌లతో శాశ్వత భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ యేడు జూన్ వరకు నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేనున్నట్లు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీతారెడ్డి తెలిపారు.